# వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

శుక్రవారం 19 జనవరి 2024


## ఓదివీడు అసైన్‌మెంట్ భూ పంపిణీలో అవకతవకలు

### ఓదివీడు వీఆర్ఓ, సర్వేయర్‌పై తహశీల్దార్‌కు ఫిర్యాదు చేసిన సర్పంచ్ శంకరమ్మ

**వీరబల్లి,జనవరి18,ప్రభాత వార్త :**

మండలంలోని ఓదివీడు గ్రామం అసైన్‌మెంట్ భూ పంపిణీలో అవకతవకలు జరుగుతున్నాయని ఓదివీడు వీఆర్ఓ, సర్వేయర్లు ఈ అవకతవకలకు పాల్పడుతున్నారని ఓదివీడు సర్పంచ్ శంకరమ్మ తాశిల్దార్ మహేశ్వర్ రెడ్డికి ఫిర్యాదు చేసింది. ఈ నేపథ్యంలో జాబితాలో ఉన్న వారికి చాలా మందికి ముందుగానే భూమి పంపిణీ చేయవలసినదిగా తహశీల్దార్ కు విన్నవించారు. అలాగే వేరే గ్రామస్థులు కూడా సదరు గ్రామ పరిధిలో ఇవ్వడం జరుగుతోందన్నారు. వీఆర్ఓ, గ్రామ సర్వేయర్‌లు డబ్బులు తీసుకొని జాబితాలో పేర్లు మార్చినట్లు వారి దృష్టికి వచ్చిందని ఈ విషయమై విచారణ చేయవలసిందిగా కోరారు. నిరుపేదలకు ఇళ్ల స్థలాలకు కేటాయించిన భూమిని కూడా భూ పంపిణీ జాబితాలో చేర్చడం జరిగిందని అలాగే 2014 లో డీఫారం ఇచ్చిన భూమికి కూడా రీ సర్వే లో సదరు వ్యక్తికి కాకుండా వేరే వ్యక్తికి ఎంజాయ్మెంట్ ఇవ్వడం జరిగిందని తెలిపారు. ముందుగా పంపిణీకి సిద్దంగా ఉన్న జాబితాను నిలిపి వేసి కొత్త జాబితాలో నిరుపేదలను జోడించి గ్రామ కమిటీ తీర్మాణం చేసిన తర్వాత భూ పంపిణీ చేయాలని విన్నవించారు.

## టీడీపీ తీర్థం పుచ్చుకున్న ముక్కా రూపానందరెడ్డి

**ఓబులవారిపల్లె, జనవరి 18, ప్రభాతవార్త**



ఓబులవారిపల్లె మండలం ముక్కవారిపల్లె గ్రామానికి చెందిన ముక్కా రూపానందరెడ్డి ముక్కా సాయివికాస్‌రెడ్డి విజయవాడ టీడీపీ కార్యా లయం లో తెదేపా జాతీయ నాయకులు నారా చంద్ర బాబునాయుడు ఆధ్వర్యంలో తెదేపా తీర్థం పుచ్చు కున్నారు. దాదాపు రైల్వేకోడూరు నియోజక వర్గం నుంచి 500 పైగా కార్ల ద్వారా భారీ జన సందో హం మధ్య అట్టహాసంగా విజయవాడకు బయలు దేరారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు కొత్త నూతన ఉత్తేజాన్ని కల్పించడంతో పాటు అన్ని విధాలా పార్టీలో ఉత్సాహాన్ని నింపుతూ నియోజకవర్గంలో పండగ వాతావరణం నెలకొంది. ముక్కా రూపానందంరెడ్డి తెదేపాకు చేరడంతో నియోజకవర్గంలో తెదేపాకు బలం సేకరించి ఎన్నడూ లేని విధంగా ఏ నాయకుడు చేయలేని విధంగా విజయవాడకు భారీ జన సందోహం మధ్య వాహనాలలో తరలివెళ్లడం విశేషం. అయితే తెలుగు తమ్ముళ్లలో నూతన ఉత్సాహం నెలకొన్నట్లు తెలుస్తోంది. ఈ కార్యక్రమంలో ఐదు మండలాల టీడీపీ నాయకులు, కార్యకర్తలు, జనసేన నాయకులు పి.నరసింహ ప్రసాద్, పలువురు నాయకులు పాల్గొన్నారు.

## విశ్వనాయకుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్

### 125 అడుగుల విగ్రహావిష్కరణ ఆంధ్ర రాష్ట్ర చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగ్గ రోజు

### డిప్యూటీ సీఎం, మైనార్టీ సంక్షేమశాఖ మంత్రి అంజాద్‌బాష







**కడప జనవరి 18, ప్రభాతవార్త**

విశ్వ నాయకుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 125 అడుగుల విగ్రహావిష్కరణ ఆంధ్ర రాష్ట్ర చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించదగ్గ రోజుఅని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎస్బి అంజాద్ భాష అన్నారు. ఈనెల 19వ తేదీన 125 అడుగుల ఎత్తు ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని మంత్రి విజయవాడలో ఆవిష్కరించనున్న సందర్భంగా బుధవారం స్థానిక ఆర్టీసీ బస్టాండు సమీపంలో గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సర్కిల్ నుండి ప్రారంభమయ్యే ర్యాలీని అంజాద్ భాష ప్రారంభించారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎస్బి అంజాద్ భాష తోపాటు జిల్లా జాయింట్ కలెక్టర్ జి గణేష్ కుమార్, నగర డిప్యూటీ మేయర్ నిత్యానంద రెడ్డి, రాష్ట్ర సోషల్ వెల్ఫేర్ బోర్డు ఛైర్మన్ సునీల్ కుమార్, సాంఘిక సంక్షేమ శాఖ జేడి సరస్వతి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ వెంకటసుబ్బయ్య లు పాల్గొన్నారు. తొలుత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం సామాజిక సమతా సంకల్పం మహోత్సవములు మారథాన్ ర్యాలీ కార్యక్రమంను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎస్బి అంజాద్ భాష జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎస్.బి. అంజాద్ భాష మాట్లాడుతూ రేపటి దినం అనగా జనవరి 19వ తేదీన ఆంధ్ర రాష్ట్ర చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించ తగ్గ రోజు అని అన్నారు. అణగారిన వర్గాలు బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీలకు ఒక సువర్ణ అక్షరాలతో లిఖించ దగ్గ రోజు అని అన్నారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి భారతదేశంలోనే అతి పెద్ద125 అడుగుల విగ్రహాన్ని విజయవాడ నడిబొడ్డులో రేపటి దినం మన ప్రియతమ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆవిష్కరించబోతున్న రోజు అని అన్నారు. ఆ సందర్భంగా ఈరోజు సంఘీభావంగా ఈ రాష్ట్రం లోని మండల నియోజకవర్గ హెడ్ క్వార్టర్స్ లలో సంఘీభావ యాత్రలను నిర్వహించడం జరుగుతోందని అన్నారు. ఆ సంఘీభావ యాత్ర కడప నగరంలో జిల్లా అధికారులు ప్రజా ప్రతినిధులు పెద్ద సంఖ్యలో ప్రజలు కూడా పాలుపంచుకోవడం జరిగిందని వారందరికీ కూడా తన తరఫున ధన్యవాదాలు తెలుపుకుంటున్నానని అన్నారు. మన రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి ఆశయ సాధన కోసం అణగారిన వారికి ఆత్మగౌరవాన్ని కల్పిస్తూ ఆ చిహ్నంగా బిఆర్ అంబేద్కర్ గారి అతి పెద్ద విగ్రహాన్ని రేపు ఆవిష్కరించబోతున్నారని అన్నారు. గత ప్రభుత్వంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని చెప్పి మాట తప్పడం జరిగిందని ఎక్కడ కూడా విగ్రహాన్ని ఏర్పాటు చేయడం జరగలేదని అన్నారు. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్థానం ఏదో మారుమూల కాదని విజయవాడ నడిబొడ్డులో ఉండాలని, 20 ఎకరాల స్థలాన్ని కేటాయించి ఒక ఆహ్లాదకరమైన ఒక పార్కు, ఒక మ్యూజియం, ఒక లైబ్రరీ ని కూడా ఏర్పాటు చేస్తూ 125 అడుగుల అతి పెద్ద విగ్రహాన్ని 400 కోట్ల రూపాయలు వెచ్చించి ఆ విగ్రహాన్ని ఏర్పాటు కార్యక్రమాన్ని పూర్తి చేయడం జరిగిందన్నారు. రేపటి రోజు రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి చేతుల మీదుగా ఆ విగ్రహాన్ని ఆవిష్కరించడం జరుగుతుందని అన్నారు. ఒక పండుగ రోజు ఒక వర్గనికే కాదని అన్ని వర్గాలకు సంబంధించిన పండుగని అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎస్బి అంజాద్ భాష తోపాటు జిల్లా జాయింట్ కలెక్టర్ జి గణేష్ కుమార్, నగర డిప్యూటీ మేయర్ నిత్యానంద రెడ్డి, రాష్ట్ర సోషల్ వెల్ఫేర్ బోర్డు ఛైర్మన్ సునీల్ కుమార్, సాంఘిక సంక్షేమ శాఖ జేడి సరస్వతి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ వెంకటసుబ్బయ్య, మార్కెట్ యార్డ్ వైస్ ఛైర్మన్ ఇబ్రహీమ్ మియా, కార్పొరేటర్లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సొంతింటి కల సాకారం అభినందనీయం

### కలెక్టర్ విజయ్‌రామరాజు

**కడప జనవరి 18, ప్రభాతవార్త**



పేదల సొంతింటి కలను సాకారం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వడ్డీ రాయితీ విధానం వల్ల... లక్షలాది మంది పేదలకు ఆర్థిక వెసులుబాటు కలుగుతోందని.. జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు తెలిపారు. గురువారం తాడేపల్లి లోని క్యాంప్ కార్యాలయం నుంచి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి.. ఎన్.పి.ఐ. (నవరత్నాలు పేదలందరికీ ఇళ్లు) గృహ రుణ లబ్దిదారులకు తొలి దఫా వడ్డీ రీయింబర్స్‌మెంట్ మొత్తాన్ని బటన్ నొక్కి వారి బ్యాంక్ ఖాతాల్లో జమ చేయడం జరిగింది. వర్చువల్ విధానంలో నిర్వహించిన కార్యక్రమానికి స్థానిక కలెక్టరేట్ వీసి హాలు నుండి కలెక్టర్‌తోపాటు.. బద్వేలు ఎమ్మెల్యే డా. డి.సుధా, రాష్ట్ర హజ్ కమిటీ ఛైర్మన్ గౌస్ లాజమ్, రాష్ట్ర ఉద్యాన సలహాదారు పి.శివ ప్రసాద్ రెడ్డి, రాష్ట్ర పీఆర్ అండ్ ఆర్డీ సాలహాదారు నాగార్జున రెడ్డి, జేసీ గణేష్ కుమార్, అసిస్టెంట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, డిప్యూటీ కలెక్టర్ ప్రత్యూష హాజరయ్యారు. ముఖ్యమంత్రి విసి ముగిసిన అనంతరం జిల్లాలోని 33,046 మంది ఎస్.హెచ్.జీ. హౌసింగ్ లబ్దిదారులకు మంజూరైన రూ.3,33,18,590 ల మొదటి దశ రుణ రాయితీ మొత్తాన్ని.. మెగా చెక్కు రూపంలో జిల్లా కలెక్టర్ అతిధులతో కలిసి లబ్దిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విజయ్ రామరాజు మాట్లాడుతూ.. ఇళ్లు లేని పేదింటి మహిళలకు వారి సొంతింటి కలను సాకారం చేయడంలో ప్రభుత్వం చేపడుతున్న విధానాలు అభినందనీయం అన్నారు. జిల్లా వ్యాప్తంగా 1,00,128 ఇళ్ల నిర్మాణం చేపడుతుండగా, ఇప్పటికే 30,801 ఇళ్లు పూర్తి చేసి లబ్దిదారులకు ప్రభుత్వం అందించి గృహ ప్రవేశాలు కూడా చేయడం జరిగిందన్నారు. మిగిలిన ఇళ్ల నిర్మాణ పనులు శరవేగంగా కొనసాగుతున్నాయన్నారు. కార్యక్రమంలో హౌసింగ్, డిఆర్డీఏ, మెప్మా పిడీలు కృష్ణయ్య, ఆనంద్ నాయక్, సురేష్ రెడ్డి, సోషల్ వెల్ఫేర్ డీడీ సరస్వతి సంబందిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం : జెసి

**రాయచోటి, జనవరి 18, ప్రభాత వార్త :**





పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్ పేర్కొన్నారు. తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుంచి గురువారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఎపేద అక్క చెల్లెమ్మలకు అండగా నిలుస్తూ వారి సొంత ఇంటి కలను నిజం చేస్తూ "నవరత్నాలు - పేదలందరికీ ఇళ్లు" లబ్దిదారులకు వడ్డీ రీయంబర్స్ మెంట్ అందించే కార్యక్రమంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పాల్గొన్నారు. రాయచోటి కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్, హౌసింగ్ పీడీ శివయ్య, ఆర్‌డిఎ పిడి సత్యనారాయణ, హౌసింగ్ అధికారులు, లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నవరత్నాలు - పేదలందరికీ ఇళ్లు కింద జిల్లాలో 23433 మందికి 2,53,53,229 రూపాయల వడ్డీ రీయంబర్స్ మెంట్ అందించడం జరిగిందన్నారు. పేదల సంక్షేమానికి ప్రభుత్వం వివిధ సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని, అర్హులందరూ ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. జిల్లాలో మంజూరైన ప్రతి ఒక్కరు త్వరితగతిన ఇంటి నిర్మాణాలు పూర్తి చేసుకోవాలన్నారు. ఇంకా ఎవరైనా అర్హులు ఉన్నట్లయితే 35వేల రూపాయలు రుణం తీసుకుని ఇళ్ల నిర్మాణాలు వేగవంతంగా పూర్తి చేసుకోవాలన్నారు. ప్రభుత్వం అందించిన వడ్డీ రీయంబర్స్ మెంట్‌నును లబ్దిదారులంతా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్, హౌసింగ్ పీడీ శివయ్య, డిఆర్‌డిఎ ఏపిడి సత్యనారాయణ చేతుల మీదుగా 23433 మంది లబ్దిదారులకు 2,53,53,229 రూపాయల మెగా చెక్కును లబ్దిదారులకు అందజేశారు.

## దర్గాగా ప్రభుత్వ భూమి కబ్జా

### పట్టించుకోని రెవెన్యూ అధికారులు

**సిద్ధవటం జనవరి 18, ప్రభాతవార్త**



కడప తిరుపతి 716 జాతీయ రహదారిలోని భూములకు ధరలు అమాంతం ఆకాశాన్నంటాయి దీనిని అదునుగా చేసుకొని ఎక్కడపడితే అక్కడ కబ్జాలకు అంతే లేకుండా పోయింది రెవెన్యూ అధికారులు నిద్రావస్థలో ఉన్నంతవరకు భూ కబ్జాలు జరుగుతూనే ఉంటాయని స్థానికుల నోటా వినిపిస్తున్నాయి ఇందులో భాగంగానే కడప కార్పొరేషన్ పరిధిని అనుకోని ఉన్న సిద్దవటం మండలం కనుమలో పల్లె గ్రామ పొలం సర్వేనెంబర్ 4 లో ఉన్న 0.72 సెంట్లు ప్రభుత్వ భూమిని కొద్ది రోజులుగా చదును చేస్తున్న రెవెన్యూ అధికారులు పట్టించు కోకపోవడంతో చుట్టూ సిమెంట్ స్తంభాలతో కంచ ఏర్పాటు చేసి పండ్ల తోటల పెంపకానికి సిద్ధం చేస్తున్న రెవెన్యూ యంత్రాంగం మాత్రం తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్న తీరుపై పలువురు విమర్శలను గుప్పిస్తున్నారు నిత్యం రద్దీగా ఉండే జాతీయ రహదారి దగ్గరలో ప్రభుత్వ భూమి ఆక్రమణ జరుగుతున్న చూసి చూడనట్లు ఉండడంతో భూ కబ్జాపై రెవెన్యూ అధికారులకు కూడా పాత్ర లేక పోలేదని ఆ నోట ఈ నోట వినిపిస్తూనే ఉంది విలువైన ప్రభుత్వ భూమిని కాపాడాల్సిన రెవెన్యూ అధికారులే కబ్జాదారులకు సహకరిస్తున్న తీరుపై విమర్శలు వినిపిస్తున్నాయి ఇప్పటికైనా క్షేత్రస్థాయిలో పరిశీలించి విలువైన ప్రభుత్వ భూమిని కాపాడాల్సిన బాధ్యత ఉన్నతాధికారులపై ఉందని పలువురు పేర్కొంటున్నారు.

## కొబ్బరి కాయల వ్యాపారం..జోరు

### సామాన్యునిపై...కొబ్బరి బోం'డాం'

### పట్టణంలో నియంత్రణ లేకుండా అమ్మకాలు

**మదనపల్లె, జనవరి 17 ప్రభాతవార్త :**



కాలంతో పని లేకుండా కొబ్బరి బోండాలు తాగేందుకు ప్రజలు ఇష్టపడుతుంటారు. గతంలో ఎండాకాలంలో మాత్రమే బోండాలను సేవించేవారు. ఎందుకంటే ఆకలిని కొన్ని గంటల పాటు లేటు అయినా ఈ నీరు తాగడంతో తట్టుకునే శక్తినిస్తుంది. అందుకే కాలంతో పని లేకుండా ఎప్పుడైనా కొబ్బరి బోండాలను తాగేందుకు పట్టణ ప్రజలే కాకుండ జిల్లా వ్యాప్తంగా ప్రనజలు ఇష్టపడుతుంటారు. ఇదే అదనుగా చూసుకొన్న కొబ్బరికాయల వ్యాపారులు ధరలను అమాంతంగా పెంచేశారు. దీంతో ప్రజలు కొబ్బరి బోండాం రేటను అడిగిన వెంటనే కళ్ళు తేలేస్తు, అబ్బా..అనుకొంటూ వెంటనే తేరుకొని తప్ప దన్నట్లుగా తాగుతున్నారు. అధికారుల పర్యవేక్షణ దీనిపై పెద్దగా లేకపోవడంతో వ్యాపారులు సిండికేట్‌గా మారి ధరలను ఇష్టం వచ్చినట్లు పెంచేస్తున్నారు. కొబ్బరి చెట్టు నుండి కొబ్బరి బొండాల ఒకొక్క కాయ రేటు రూ.15లు పడుతుంది. చివరకు వ్యాపారులు కొనుగోలుదారులకు విక్రయించేది రూ.30నుంచి 40లు వరకు ఉంటుంది. కొబ్బరి బొండాలు విక్రయ కేంద్రాలు మదనపల్లె పట్టణంలో దాదాపు 100పైగానే ఉన్నాయి. మంచి నీరున్న బొండాంను రూ.40లు విక్రయిస్తున్నారు. అత్యవసరం అయితే ప్రభుత్వాసుపత్రి వద్ద, ఇతర ప్రైవేటు ఆసుపత్రుల వద్ద తోపుడుబండ్లపై ఉంచుకొని వ్యాపారస్తులను రాత్రి సమయాల్లో అనారోగ్యంగా ఉన్నవారికి కావాలని వెలితే రూ.50నుంచి 60లు చొప్పున బొండాలు అమ్ముతున్నారు. ఆసుపత్రి ప్రాంగణాలు నెలకొల్పిన కొబ్బరి బోండాల విక్రయాల వద్ద ఈ ధర ఉంటుంది. నానాటికి విక్రయ కేంద్రాలు పెరుగుతున్న ధరలు మాత్రం తగ్గడం లేదు. ప్రధానంగా సర్కిల్‌లో, సైకిళ్ళపై, ఫుట్‌పాత్‌లపై వ్యాపారాలు సాగిసు_ంటారు. ఎంత ధరలకు విక్రయిస్తున్నా అడిగే వారు లేకుండా పోయారు. ఎంత వ్యాపార లావాదేవీలు జరుగుతున్నాయో, వీరు ప్రభుత్వానికి ఎలాంటి పన్నులు కడుతున్నారో అని అడిగే నాథుడే లేకుండా పోయారు. అలాగే మున్సిపల్, రెవెన్యూశాఖ, పంచాయితీ అధికారులు ఇప్పటి వరకు తనిఖీలు వీరిపై చేసిన దాఖలాలు లేవు. ఒకొక్క కొబ్బరి బొండంను రూ.15లకు కొనుగోలు చేస్తే అక్కడ నుంచి రవాణాకు రూ.2 అయినా, దానికి అధనంగా రూ.3ఇతర ఖర్చులు కోసం ఇతర అదనపు ఖర్చులు రూ.2లు పోయినా గరిష్టంగా రూ.30లు అమ్మవచ్చు. అదిపోయి వ్యాపారులు రూ.35నుంచి 40ల వరకు అమ్ముతున్నా అధికారులు ఏం చేస్తున్నారో అర్థం కావడం లేదు. ఇప్పటికైనా ఇలాంటి వ్యాపారు లపై అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.











### -: లోపలి పేజీల్లో :-


రీ సర్వే వేగవంతం చేయాలి
జేసీ ఫర్మాన్ అహమ్మద్‌ఖాన్
2లో

పోలీసు చర్యలతో భయాందోళనలో ప్రొద్దుటూరు వాసులు
ఎమ్మెల్యే రాచమల్లు
2లో

షర్మిల రాక కాంగ్రెస్‌లో ఉత్సాహాన్ని నింపుతోంది
మాజీ ఎమ్మెల్యే కమలమ్మ
3లో

స్వామి వివేకానంద జన్మదిన వారోత్సవాలు
3లో

## ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు

ముద్దనూరు, జనవరి 18, ప్రభాతవార్త




నందమూరి తారక రామా రాము 28వ వర్ధంతి వేడుకలు సంధర్భంగా గురువారం మండల కేంద్రమైన ముద్దనూరులోని తెలుగు దేశం పార్టీ కార్యా లయంలో జిల్లా మైనార్టీ అధికార ప్రతినిధి అబ్దుల్ ఖాదర్ మరియు టిడిపి మం డల అధ్యక్షులు శివరామిరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆడ వారు వంట ఇల్లు తప్ప వేరే ప్రపంచం తెలియని ఆడబిడ్డకు ఆస్థి హక్కు తెచ్చి పేదవాడు సారా తాగి ఇల్లుగుల్ల చేసుకోకుండ మద్యం నిషేధం చేసి, మునసబు, కరణం వ్యవస్థను రద్దుచేసి గ్రామాలలో అక్రమాలను నిర్మూలించారు అన్నారు. దేవుడు గుడిలోకి వెల్లలేని బడుగు వర్గాలకి దేవుడులా కనిపించారు. ఢిల్లీ నాయకుల చెప్పులు మోసే సంస్కృతికి ఎదురు వెల్లి తెలుగుజాతి గౌరవాన్ని దశ దిశ చాటిన మహానీయుడు ఎన్టీఆర్ అని కొనిఆడారు. ఇలాంటి మహా మనిషి నూటికో కోటికో ఒక్కడు పుడతాడని, మరణం లేని మహానీయుడు అన్నారు. కార్యక్రమంలో వేల్పు చర్ల బాబు, రాజశేఖర్, కటికరెడ్డి భాస్కర్‌రెడ్డి, బాబా అమీర్, బాబా ఫక్రుద్దీన్, కుడుముల భాస్కర్‌రెడ్డి, కుమార్, దిలీప్‌నాయుడు, ఓబులేసు, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## వేరుశనగ పంటను పరిశీలించిన వ్యవసాయ అధికారి

ముద్దనూరు, జనవరి 18, ప్రభాతవార్త



మండలంలోని కొర్రపాడు గ్రామంలో సాగుచేసిన వేరుశనగ పంటను గురువారం పరిశీలించి నట్లు మండల వ్యవసాయ అధికారి వెంకటకృష్ణారెడ్డి తెలిపారు. ఈ సంధర్భంగా ఏఓ మాట్లాడుతూ రైతు కుడుముల మునిరెడ్డి అనే రైతు 2.5ఎకరాల విస్తీర్ణంలో కదిరి 6 అనే రకం వేరుశెనగ పంటను సాగు చేశారు. ఈ రైతు పొలములో పంటను పరిశీలించగా త్రిప్స్ రసం పీల్చు పురుగుల ఉధృతి కనిపిస్తు న్నాయని తెలిపారు. ఇనుప ధాతు వు లోపం కనిఎస్తున్నాయని తెలి పారు. వీటి నివారణకు ఫిప్రోనిల్ అనే మందును 2యమ్.యల్ మరియు 13.0.45 అనే నీటిలో కరిగే ఎరువును 5గ్రాములు ఒక లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలని అని తెలిపారు. అలాగే ఇనుప ధాతువు లోపం నివారణకు చిలేటెడ్ ఐరన్ అనే మందును 0.2గ్రామాలు లీటరు నీటి లో కలిపి పిచికారి చేయాలని కోరారు. రైతులు అవసరము మేరకు పురుగుమందు లను వాడుకోవాలని తెలిపారు. విచ్చలవిడిగా క్రిమిసంహారక మందులు వాడరాదు అని తెలిపారు. సిఫారస్ చేసిన మేరకు మాత్రమే వాడుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్బీకే సిబ్బంది యమ్ రాధ, యువరైతు వెదురు సందిప్‌రెడ్డి పాల్గొన్నారు.

## నేటి నుంచి కులగణన

చాపాడు, జనవరి 18, ప్రభాతవార్త



మండల పరిధిలోని 15గ్రామ సచివాలయాల పరిధిలో శుక్రవారం నుండి నిర్వహించే కులగణన కార్య క్రమానికి మండలంలోని ప్రజలం దరు సహకరించాలని ఎంపీడీఓ శ్రీధర్‌నాయుడు తెలి పారు. వాలం టీర్లు సచివాలయ సిబ్బందితో కలిసి సర్వే నిర్వహిస్తున్నట్లు వీరితో పాటు మండల స్థాయి అధికారులను పర్యవేక్షణ బాధ్యతలను అప్పగించి నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమం 10రోజుల పాటు జరుగుతుందన్నారు. సచివాలయ సిబ్బంది, వాలంటీర్ల ప్రత్యేక యాప్ ద్వారా కులగణన నిర్వహిస్తు న్నట్లు తెలిపారు. వివరాల అనంతరం ఈకేవైసి చేయా లన్నారు. మండలంలోని ప్రజలందరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## వాహనాల తనిఖీ

చాపాడు, జనవరి 18, ప్రభాతవార్త



స్థానిక మైదుకూరు- ప్రొద్దుటూరు ప్రధాన రహదారి పోలీస్ స్టేషన్ వద్ద గురువారం ఎస్ఐ ఆర్వీ కొండారెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు వాహణాల తనిఖీ నిర్వహించారు. ఈ సంధర్భంగా వాహణాల రికార్డులతో పాటు డ్రైవింగ్ లైసెన్స్ తనిఖీ చేశారు. రానున్న ఎన్నికల నేపథ్యంలో ఎటువంటి అనుమతులు రషీదులు లేకుండా డబ్బు, మద్యం వాటిపై ప్రత్యేక నిఘా ఉంచి తనిఖీలు నిర్వహిస్తున్నట్లు ఎస్ఐ కొండారెడ్డి తెలిపారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## అన్నా క్యాంటీన్‌లో ఎన్టీఆర్ వర్ధంతికి నివాళి

ప్రొద్దుటూరు అర్బన్, జనవరి 18, ప్రభాతవార్త



మాజీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, దివంగత ఎన్టీఆర్ 28వ వర్ధంతి సంధర్భంగా గురువారం ప్రొద్దుటూరులోని టీడీపీ రాష్ట్ర నాయకులు సీఎం సురేష్ నాయుడు ఆధ్వర్యంలో నియోజిక వర్గ నాయకులు, కార్యకర్తలు కలిసి భారీ ఎత్తున ఎన్టీఆర్ చిత్రపటానికి అశ్రు నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ముక్తియార్, ప్రొద్దుటూరు పట్టణ అధ్యక్షులు ఈవి సుధాకర్‌రెడ్డి, తెలుగుయువతన రాష్ట్ర అధికార ప్రతినిధి నల్లబోతుల నాగరాజు, మాజీ రాజుపాళెం ఎంపీపీ శెట్టిపల్లె ప్రబాకర్ రెడ్డి, సినీహబ్ అధినేత రాజేశ్వర్‌రెడ్డి, మాజీ కౌన్సిలర్ చెన్నయ్య, ఖలీల్ పాల్గొన్నారు.

## తెలుగుజాతి మణిమకుటం ఎన్టీఆర్

ప్రొద్దుటూరు, జనవరి 18, ప్రభాతవార్త



తెలుగుజాతిక వన్నె తెచ్చిన మహానీయుడు ఎన్టీఆర్ అని టిడిపి ఇంచార్జ్ జీవి ప్రవీణ్ కుమార్ రెడ్డి సతీమణి మౌనికా రెడ్డి తెలిపారు. గురువారం ఎన్టీఆర్ 28వ వర్ధంతి సంధర్బంగా గవిని సర్కిల్ నందు ఆయన విగ్రహానికి నివాళులు అర్పిం చారు. ఈ సంధర్భంగా ఆమె మాట్లాడుతూ తెలుగుజాతికి వన్నె తెచ్చి జాతీ ఔనత్యాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన మహోన్నత వ్యక్తి, నవరస నటనా సార్వభౌముడు తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి, బడుగు, బలహీనవర్గాల ఆశాజ్యోతి, పద్మశ్రీ డాక్టర్ నందమూరి తారకరామారావు మార్గ దర్శకులని కొనిఆడారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పార్టీ నాయకులు, ఎన్టీఆర్ అభిమానులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## 13 మద్యం బాటిళ్లు స్వాధీనం

దువ్వూరు, జనవరి 18, ప్రభాతవార్త:

మండల పరిధిలోని మనేరాంపల్లె గ్రామంలో అక్రమంగా మద్యం విక్రయిస్తున్న వ్యక్తి నుంచి 13 మద్యం సీసాలు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై శ్రీనివాసులు తెలిపారు. ఎటువంటి లైసెన్సు లేకుండా మద్యం విక్రయిస్తుండగా గురువారం మనేరాంపల్లెకు చెందిన నాగేంద్ర వద్ద నుంచి మద్యం స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నటున్న ఎస్సై తెలిపారు.

## పోలీసు చర్యలతో భయాందోళనలో ప్రొద్దుటూరు వ్యాపారులు

### ఎన్నికల నోటిఫికేషన్ వచ్చేవరకైనా ఆపాలని విజ్ఞప్తి: ఎమ్మెల్యే

ప్రొద్దుటూరు, జనవరి 18, ప్రభాతవార్త



ప్రొద్దుటూరు పట్టణంలో ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు చేపట్టిన పోలీసు చర్యలు ప్రొద్దుటూరు వ్యాపారులను భయాందోళనకు గురిచేస్తున్నాయని కనీసం ఎన్నికల నోటిఫికేషన్ వచ్చేవరకైన ఆపాలని ఎమ్మెల్యే రాచమల్లు శివ ప్రసాద్‌రెడ్డి అధికారులకు విజ్ఞప్తిచేశారు. తనిఖీల పేరుతో ప్రొద్దుటూరు పట్టణంలో పోలీసు చర్యల వల్ల వ్యాపారులు భయాందోళనకు గురౌతున్నారని గురువారం స్థానిక బంగారు దుకాణాల కూడలిలో వ్యాపారులు చేపట్టిన నిరసన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని మద్దతు తెలిపారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ కాపుకాసి మాటు వేసి మరి పోలీసులు తనిఖీల పేరుతో వ్యాపారులను వేధించడం సమంజసం కాదన్నారు. సామాన్యుల దగ్గర నుండి వ్యాపారస్థుల వరకు పోలీసుల తనిఖీలు పెద్ద సమస్యగా మారిందని, కరోనా సమయంలో వ్యాపారాలు స్థంబించిన పరిస్థితి నేడు తలపిస్తోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాజకీయ వర్గాలకు చెందిన నాయకుల వాహనాలను పోలీసులు తనిఖి చేయాలని, వ్యాపార వర్తకులను వేధించవద్దంటూ ఆయన విజ్ఞప్తిచేశారు. త్వరలో ఈ సమస్యను ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి, ఎంపీ అవినాష్‌రెడ్డి దృష్టికి తీసు కెళతానని, పోలీసులు వ్యాపారస్థులకు సహకరించి ఎన్నికల కోడ్ నియమ నియమావళి వచ్చేవరకు తనిఖీలు ఆపాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ తనిఖీలపై పోలీసు అధికారులు వివరణ ఇవ్వాలని త్వరగా స్థానిక సీఐలు హుటాహుటీన చేరుకొని ఎమ్మెల్యేకు తనిఖీల నేపథ్యాన్ని వివరించారు. శుక్రవారం విజయవాడలోని డిఐజి కార్యాలయానికి వెల్లి సమస్యను తెలియ జేయనున్నట్లు తెలిపారు. ఏది ఏమైన చివరి వరకు వ్యాపారులకు అండగ ఉంటా నని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పెద్దఎత్తున వైసిపి నాయకులు, వ్యాపార, వర్తకసంఘాల అధ్యక్షులు, సభ్యులు పాల్గొన్నారు.

## వికసిత ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్కిల్ డెవలప్‌మెంట్ డే

ప్రొద్దుటూరు, జనవరి 18, ప్రభాతవార్త



కేంద్ర యువజన వ్యవహారాలు క్రీడల మంత్రిత్వ శాఖ నెహ్రూ యువకేంద్ర ఉమ్మడి కడప జిల్లాల యువ అధికారి కె.మణికంఠ గారి ఆదేశాలమేరకు జాతీయ యువజన వారోత్సవాలలో భాగంగా స్థానిక వికసిత ఫౌండేషన్ అధ్యక్షురాలు శూలం లక్ష్మిదేవి ఆధ్వర్యంలో స్కిల్ డెవలప్‌మెంట్ డే కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈ సంధర్భంగా గురువారం వికసిత ఫౌండేషన్ ఉచిత టైలరింగ్ శిక్షణ మరియు మగ్గం వర్క్ శిక్షణ పొందుతున్న మహిళలకు క్రీడా పోటీలను నేషనల్ రాజీవ్‌గాంధీ పార్క్‌లో నిర్వహించినట్లు శూలం లక్ష్మిదేవి తెలిపారు. అతిధులు మాట్లాడుతూ స్వయంకృషి, పట్టుదల. ధృడసంకల్పం అంటే ఎంచుకున్న రంగంలో మనల్ని ఉన్నత వ్యక్తులుగా తీర్చిదిద్దుతాయని అన్నారు. క్రీడా కార్యక్రమాలలో గెలుపొందిన మహిళలకు బహుమతులు అందజేశారు. టైలరింగ్ శిక్షణ పొందిన మహిళలకు ధృవీకరణ పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో ఫారెస్ట్ సబ్ డిఎఫ్ఓ ఎన్.వి దివాకర్, ఫారెస్ట్‌రేంజ్ ఆఫీసర్ హేమాంజలి, ఎక్సైజ్ ఎస్ఐ యనమల సిద్ధార్థ యాదవ్, డాక్టర్ జ్యోతి, చక్రవర్తి మరియు జూటూరు విజయ్ కుమార్, రాచగొల్ల భారతి,శూలం లక్ష్మిప్రసాద్ మహిళలు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ యుగపురుషుడు : మాజీ ఎమ్మెల్యే వరద

ప్రొద్దుటూరు అర్బన్, జనవరి 18, ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రి తెలుగువాడి కీర్తిని దేశం నలుమూలల చాటిచెప్పిన మహానీయుడు స్వర్గీయ నందమూరి తారక రామారావు 28వ వర్ధంతిని పురస్కరించుకొని గురువారం స్థానిక పొట్టిపాడు రోడ్డులోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరద రాజులరెడ్డి, యువ నాయకులు కొండారెడ్డి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో వారి వెంట మాజీ ఎమ్మెల్సీ బచ్చలపుల్లయ్య, మాజీ మున్సిపల్ ఛైర్మెన్ ఆసం రఘురామిరెడ్డి, తేదేపా పట్టణ మాజీ అధ్యక్షుడు ఘంటసాల వెంకటేశ్వర్లు, మాజీ కౌన్సిలర్లు, మాజీ సర్పంచ్‌లు, గ్రామ, వార్డు స్థాయి నాయకులు, పార్టీ కార్యకర్తలు, నందమూరి అభిమానులు పాల్గొన్నారు.

## వ్యాపారులకు నష్టం కలిగిస్తే సహించం


ప్రొద్దుటూరు అర్బన్, జనవరి 18, ప్రబాతవార్త



సామాన్యులను ఇబ్బంది కలిగించి వ్యాపారులకు ఆర్థికపరమైన నష్టం చేస్తే సహించేది లేదని జనసేన పార్టీ నాయకులు మాదాసు మురళీ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. గురువారం స్థానిక నందిని క్లాత్ మార్కెట్‌లోని తన కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత రెండు రోజులుగా వ్యాపారాలకు ప్రసిద్ధి చెందిన ప్రొద్దుటూరులో సామాన్యులు తమ పెళ్లిలో, లేక వ్యాపార నిమిత్తం, అత్యవసర ఆరోగ్య పరిస్థితుల కోసమో డబ్బులు అప్పులో సొప్పులో చేసి తీసు కొని వస్తుంటే ఈ ప్రభుత్వం తన అధికారాన్ని అడ్డుపెట్టుకొని తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తుందన్నారు. ఈ ప్రభుత్వం తీరు చూస్తుంటే రాబోవు రోజుల్లో మహిళల మెడలో మంగళసూత్రాలకు పిల్లలు వేసుకున్న కాళ్లగజ్జలు వున్న వాటిపై అధికారులతో దాడులు చేయించి జప్తుచేసుకొనేదానికి ఇబ్బంది కలిగించి వ్యాపారులకు ఆర్థికపరమైన నష్టం చేస్తే జనసేన పార్టీ చూస్తూ ఊరుకొనేది లేదని వారికి అండగా ఎటువంటి కార్య క్రమాలు చేయడానికి వెనుకాడబోమని ఈ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కార్యక్రమంలో జనసేన సైనికులు బాలకృష్ణరెడ్డి, బాలరాజ్, రవి, కిరణ్ పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ చిరస్మరణీయుడు

గాలివీడు, జనవరి 18(ప్రభాతవార్త):



దివంగత మాజీ ముఖ్యమంత్రి, తెలుగు దేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు బడుగు బలహీన మైనార్టీ వర్గాలకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేసి చిరస్మరణీ యుడుగా మిగిలారని మాజీ ఎంపీపీ వెంకట నారాయణరెడ్డి పేర్కొన్నారు. గురువారం ఎన్‌టీఆర్ వర్ధంతిని పురస్కరించుకుని మండల కేంద్రంలో ఎన్‌టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నారికేలాలు సమర్పించి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ స్థాపించి కేవలం మూడు నెలల్లో పార్టీని అధికారంలోకి తెచ్చిన ఘనత దివంగత ఎన్‌టీఆర్‌దేనన్నారు. కార్య క్రమంలో మార్కెట్ కమిటీ మాజీ ఉపాధ్యక్షుడు లక్ష్మయ్య, సర్పంచ్ పార్థ సారది: రెడ్డి, మాజీ సర్పంచులు మహమ్మద్ రియాజ్, చిన్నపరెడ్డి, మాజీ ఎంపీ టీసీ రెడ్డి ప్రసాద్‌రెడ్డి, టీడీపీ నాయకులు డా.రామచంద్రారెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, నాగేశ్వర రావు, వీరరాఘవులు, నాయక్, మహబూబ్‌బాషా పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో మహిళలకు గాయాలు

వీరబల్లి,జనవరి18,ప్రభాత వార్త :

రాయచోటి వీరబల్లి మార్గ మధ్యంలోని సంగంవాండ్లపనల్లె సత్రం దగ్గర బుధవారం రాత్రి కారు అదుపు తప్పి రోడ్డు పక్కన ఉన్న చెట్టును డీకొనడం జరిగింది. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న కృపావతి, మరో మహిళకు తీవ్ర గాయాలయ్యాయి. కారును నడుపుతున్న యువకునికి స్వల్ప గాయాలు అయినట్లు సమాచారం. వీరు రాయచోటి ప్రాంతంలో శుభకార్యానికి వెళ్లి తిరిగి వస్తుండగా ఈ ప్రమాదం చోటు చేసుకుంది. గాయపడిన వారిని చికిత్స నిమిత్తం ప్రొద్దుటూరు కార్పోరేట్ ఆసుపత్రికి తరలించారు.

## ఎన్టీఆర్‌కు భారతరత్న ప్రకటించాలి

కడప వైద్యవిభాగం, జనవరి 18, ప్రభాతవార్త



తెలుగు ప్రజల కోసం తెలుగుదేశం పార్టీని స్థాపించి అనతి కాలంలోనే ముఖ్యమంత్రిగా పదవి చేపట్టిన స్వర్గీయ ఎన్టీ రామారావుకు భారతరత్న బిరు దును ప్రకటించాలని ఎమ్మెల్సీ రామచం ద్రయ్య సంతకం చేసి తన సంఘీభావం ప్రకటించారు. జనవరి 18వ తేదీన ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా నగరానికి చెందిన ఆర్కే రాయల్ కరీముల్లా ఎన్టీఆర్ అభిమానులు ఎన్టీఆర్‌కు భారత్న రత్న బిరుదు ఇవ్వాలని పోస్టుకార్డు ద్వారా సంతకాలు సేకరణ చేసి అవి భారత రాష్ట్ర పతికి పంపే కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో టీడీపీ మాజీ ఇన్‌ఛార్జి అమీర్ బాబు, టీడీపీ నాయకులు లక్ష్మిరెడ్డి, మహిళా కార్పొరేటర్ ఉమాదేవి, దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్ డీసీసీ ఉపాధ్యక్షులుగా కదిరి ప్రసాద్‌గౌడ్ నియామకం

కడప వైద్యవిభాగం, జనవరి 18, ప్రభాతవార్త



పీసీసీ మీడియా ఛైర్మన్, మాజీ రాజ్యసభ సభ్యులు తులసి రెడ్డి నివాసంలో గురువారం కాంగ్రెస్ డీసీసీ ఉపాధ్యక్షులుగా కదిరి ప్రసాద్‌గౌడ్ నియామక పత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా ప్రసాద్ గౌడ్ మాట్లాడుతూ నాకు ఈ పదవి కోసం సహకరించిన పీసీసీ రాష్ట్ర అధ్యక్షులు గిడుగు రుద్రరాజుకు, పీసీసీ వర్కింగ్ ప్రెసి డెంట్ జంగా గౌతం, పీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు షేక్ నజీర్ అహ్మద్, జిల్లా అధ్యక్షులు గుండ్లకుంట శ్రీరాములుకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఫలించని రాష్ట్ర ఈసీ ఆదేశాలు

### సంఘ సేవకులు సయ్యద్ సలావుద్దీన్

కడప వైద్యవిభాగం, జనవరి 18, ప్రభాతవార్త



కొత్తగా ఓటు హక్కుకై 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఈనెల 17వ తేదీ వరకు ఆన్ లైన్ ద్వారా దరఖాస్తు చేసుకున్నారు. పేరు, చిరునామా మార్పులు చేర్పుల కోసం నమోదు చేసుకున్నారని అయితే కింది స్థాయి అధికారులు వ్యవహరిస్తున్న తీరు వల్ల ఓటు హక్కు కోల్పోనున్నారని కడప అసెం బ్లీ ఎన్నికలలో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేయనున్న సంఘ సేవకులు సయ్యద్ సలావుద్దీన్ ఆందోళన వ్యక్తం చేశారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లా డుతూ 2019లో కొత్తగా ఏర్పడ్డ ప్రభుత్వం ప్రజల సౌకర్యార్థం సచివాలయం, కార్యదర్శులు, వాలంటీర్లు వ్యవస్థను తీసుకొచ్చింది. ఈ ఓటరు నమోదు, మార్పులు, చేర్పులు, సెక్రటరీలనే బీఎల్ఓలుగా నియమించడంతో కొందరు సచివాలయంలోనే కూర్చొని కలాపాలు మొదలుపెట్టడం, నమోదు చేసుకునేం దుకు సమయమున్నా లేదని నమోదు కోసం వచ్చిన వారికి సంప్రందించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్నారు. కింది స్థాయి అధికారుల తీరుతో కొత్తగా నమోదు చేసుకున్న ఓటర్లకు 90శాతం ఓటు హక్కును కోల్పోనున్నారని ఆందో ళన వ్యక్తం చేశారు.తప్పు ఎవరిదైనా శిక్ష సామాన్య ప్రజానీకానికా దీనికి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

## ముఫ్తి ఫాజిలే బాగ్దాద్ సయ్యద్‌షాకు ఘనంగా సన్మానం

కడప వైద్యవిభాగం, జనవరి 18, ప్రభాతవార్త



కచోచ షరీఫ్ దర్గా పీఠాధిపతి అల్లామా, మౌలానా ముఫ్తి ఫాజిలే బాగ్దాద్ సయ్యద్‌షా హసన్ అస్కరీ మియా అశ్రఫీ ఉల్ జిలానీకి స్థానిక సంగం ఫంక్షన్ హాలులో జనవరి 17వ తేదీ బుధవారం ఘనంగా సన్మానం జరిగింది. వారు కడప పర్యటన వచ్చిన సందర్భంగా ఆస్తానయే హజరత్ సయ్యద్‌షా గౌస్ శర్మద్ ఖాద్రి, రహమతుల్లా అలైహా, సజ్జద నాషిన్ సయ్యద్‌షా ఇలియాస్ బాషా ఖాద్రి సన్మానించారు. ఔలియా ఇకారాం కాన్ఫరెన్స్‌లో ఈ కార్యక్రమం జరిగింది.

## 38వ రోజుకు అంగన్‌వాడీల నిరవధిక సమ్మె

లక్కిరెడ్డిపల్లె, జనవరి 18, ప్రభాతవార్త



మండల కేంద్రమైన ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయం సమీపంలో నిర్వహి స్తున్న అపరిష్కృతంగా ఉన్న అంగన్‌వాడీలు సమస్యలపై చేస్తున్న నిరవధిక సమ్మె గురువారం నాటికి 38వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా అంగన్‌వాడీ వర్కర్లు, హెల్పర్లు యూనియన్ నాయకులు సుకుమారి, ప్రభావతి, ఓబులమ్మ మాట్లాడుతూ మేము చేస్తున్న నిరవదిక సమ్మె న్యాయమైందని సీఎం జగన్ పాదయాత్రలో ఇచ్చిన హామీలను అడుగుతున్నామే తప్ప గొంతెమ్మ కోర్కె లు కోరడం లేదన్నారు. ముఖ్యంగా ఆర్థికపరమైన జీతాల పెంపు, సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం గ్రాడ్యుటీ అమలు, పెన్షన్, రిటైర్డ్ బెనిఫిట్స్, ఐదు లక్షలు ఇవ్వాలని తదితర డిమాండ్లు అమలు చేయాలని కోరారు. కార్యక్రమంలో శారద, నాగమణి, రుక్మిణి, వాణి, హెల్పర్లు తదితరులు పాల్గొన్నారు.

## గౌస్‌నగర్‌లో ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి


కడప వైద్యవిభాగం, జనవరి 18, ప్రభాతవార్త



కడప నగరంలోని అవమీర్ హాల్ ఎదురుగా ఉన్న గౌస్‌నగర్‌లో ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా కృష్ణమూర్తి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఎన్టీఆర్‌కు నివాళులు అర్పించారు. కార్యక్రమంలో టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు రెడ్డప్పగారి శ్రీనివాసరెడ్డి, కడప టీడీపీ ఇన్‌ఛార్జి రెడ్డప్ప గారి మాధవి, తెదేపా నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## కుసుమమ్మ అంత్యక్రియల్లో ఎమ్మెల్యే మేడా, జడ్పీ ఛైర్మెన్ ఆకేపాటి

వీరబల్లి,జనవరి18,ప్రభాత వార్త



మండలంలో కీర్తిశేషులు మాజీ జెడ్పీటిసీ రామక్రిష్ణా రెడ్డి, సతీమణి మాజీ సర్పంచ్ గాలివీటి కుసుమమ్మ బుధవారం రాత్రి కన్నుమూశారు. ఆమె అంత్య క్రియలకు గురువారం ఎమ్మెల్యే మేడా వెంకట మల్లికార్జున రెడ్డి, జిల్లా పరిషత్ ఛైర్మెన్ ఆకేపాటి అమర్ నాథ రెడ్డి హాజరు కావడం జరిగింది. వారు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఎమ్మెల్యే, జెడ్పీ ఛైర్మెన్‌లు విడివిడిగా హాజరు కావడం జరిగింది. ఉదయమే ఆకేపాటి అమర్ నాథ రెడ్డి హాజరై భౌతిక కాయానికి పూలమాల వేసి అంజలి ఘటించారు. కార్యక్రమానికి స్థానిక వైసిపి నాయకుడు ఎంపీపీ గాలివీటి రాజేంద్రనాథరెడ్డి, రాజంపేట నియోజకవర్గ నాయకుడు గాలివీటి విజయ్ సాగర్ రెడ్డి (మదన్ రెడ్డి), రాయచోటి టిడిపి నాయకులు మాజీ ఎమ్మెల్యే గడికోట ద్వారకానాథరెడ్డి, మాజీ టిడిడి పాలక మండల ఛైర్మెన్ సుగవాసి ప్రసాధ్ బాబు, మండిపల్లె రాంప్రసాద్ రెడ్డి, వీరబల్లి జెడ్పీటీసీ శివరాం గౌడ్, సచివాలయ జెఏసి కన్వీనర్ నరేష్, టిడిపి వీరబల్లి నాయకుడు తాటిగుట్ల శ్రీదర్ రెడ్డి, ఇరు పార్టీల నాయకులు,కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## రీ సర్వే కార్యక్రమాన్ని వేగవంతం చేయాలి

### జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్

రాయచోటి, జనవరి 18, ప్రభాత వార్త :




జిల్లాలో జరుగుతున్న మూడో విడత రీ సర్వే కార్యక్రమాన్ని వేగవం తం చేయాలని జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్ అధికారులకు సూచించారు. గురువారం విజయవాడ సిఎస్ క్యాంపు కార్యాలయం నుంచి మూడవ దశ రీ సర్వే, స్త్రీ శిశు సంక్షేమం, అంగన్వాడీల పనితీరు, జగనన్న ఆరోగ్య సురక్ష, ఆరోగశ్రీ తదితర అంశాలపై అన్ని జిల్లాల కలెక్టర్‌లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. రాయచోటి కలెక్టరేట్‌లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో పాల్గొన్న జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్, ల్యాండ్ అండ్ సర్వే ఏడి జయరాజ్, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో జరుగుతున్న మూడవ విడత రీ సర్వే కార్యక్రమాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. రీ సర్వే చేపట్టిన గ్రామాల్లో స్టోన్ ప్లాంటేషన్ ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రతి సచివాలయ పరిధిలో ప్రజల ఆరోగ్యం కొరకు జగనన్న ఆరోగ్య సురక్ష హెల్త్ క్యాంపులు ద్వారా ప్రజలకు ఉచితంగా వివిధ రకాల వైద్య పరీక్షలు చేయించి మందులు అందజేయడం జరుగుతుందని, వైద్య సిబ్బంది ఇంటింటికి వెళ్లి ఆరోగ్యశ్రీపై మరింత అవగాహన కల్పిస్తూ కొత్త ఫీచర్లతో స్మార్ట్ ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీని పూర్తి చేయాలన్నారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా చిన్నారులకు సకాలంలో పౌష్టికాహా రాన్ని అందజేస్తూ అంగన్వాడీ సిబ్బంది సక్రమంగా విధులు నిర్వహించాలన్నారు.

## మరణం లేని మహనీయుడు ఎన్టీఆర్

### - మాజీ ఎమ్మెల్యే ఆర్ రమేష్‌కుమార్‌రెడ్డి

రాయచోటి, జనవరి 18, ప్రభాత వార్త :



మరణంలేని మహనీయుడు తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని ప్రపంచం గుర్తించేటట్లు చేసిన యుగ పురుషుడు నందమూరి తారకరామారావు అని రాయ చోటి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే ఆర్. రమేష్‌కుమార్‌రెడ్డి అన్నారు. గురువారం దిగువ అబ్బవరం పంచాయతీ కమ్మపల్లెలో ఎన్‌టిఆర్ విగ్రహం వద్ద తెలుగు తమ్ముళ్లతో కలిసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం రమేష్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి పేదల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని కొనియాడారు. పార్టీ స్థాపించి అనతికాలంలోనే అధికారంలోకి వచ్చిన ఎన్‌టిఆర్ రాష్ట్ర ప్రజల సేవ పరమావధిగా అహర్నిశలు శ్రమించిన గొప్ప నేత అన్నారు. ఆడబిడ్డ ఆస్తి హక్కు మధ్యపాన నిషేదం మనసబ్ కరణం వ్యవస్థ రద్దు తెలుగుజాతి గౌరవాన్ని దశ దిశల సాటి చెప్పిన మహనీయుడు ఎన్‌టిఆర్ అని రమేష్‌కుమార్‌రెడ్డి అన్నారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు శ్రేయోభిలాషులు భారీగా పాల్గొన్నారు.

## రాయచోటి అసెంబ్లీ టిడిపి టికెట్‌కి వినతి

రాయచోటి, జనవరి 18, ప్రభాత వార్త :



ఆంధ్రప్రదేశ్ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెనాయుడును గురువారం రాయచోటి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ బీసీ నేత దువ్వూరు నరసింహాచారి మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా బీసీ కోటా కింద రాయచోటి అసెంబ్లీ టికెట్ తమకి ఇవ్వాలని నరసింహాచారి కోరినట్లు చెప్పారు. విజయవాడలో అచ్చెనాయుడు నివాసంలో కలిసి బీసీలకు కేటాయించలేదని, తప్పనిసరిగా ఈసారి బీసీలకు కేటాయించాలని డిమాండ్ చేశారు. రాయచోటి పట్టణంలో బీసీలు, మైనార్టీలు, ఎస్సీ, ఎస్టీలు దాదాపు 90 శాతం ఉన్నట్లు తెలిపారు. మమ్మల్ని ఎన్నికల సమయంలో వాడుకోవడం తర్వాత రాజకీయంగా ఎదగనీయకుండా తొక్కి పెడుతున్నారని, అచ్చెనాయుడుకు తెలియజేసినట్లు ఆయన చెప్పారు. అన్ని కులాల వారికి సమానంగా రాజకీయంలో సముచిత స్థానం కల్పించాలని కోరినట్లు తెలిపారు.

## ఎన్టీఆర్‌కు ఘన నివాళి

వీరబల్లి,జనవరి18,ప్రభాత వార్త :



మండల కేంద్రంలోని తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో యుగ పురుషుడు స్వర్గీయ నంద మూరి తారక రామారావు వర్ధంతి సంధర్భంగా తెలుగుదేశం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులతో కలసి ఉదయం నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మండల పార్టీ మాజీ మండలాధ్యక్షుడు యర్రపురెడ్డి రెడ్డెప్ప రెడ్డి మాట్లాడుతూ స్వర్గీయ ఎన్టీఆర్ ప్రజా జీవితం తెలుగు ప్రజలందరికీ ఆదర్శప్రాయం అన్నారు. ఒకే జీవితంలో రెండు తిరుగులేని చరిత్రలు సృష్టించారన్నారు. పేదరికం లేని సమాజాన్ని, కులమతాలకు అతీతమైన సమ సమాజాన్ని స్థాపించాలన్న స్ఫూర్తితో ఆయన కన్న కలలను నియం చేయడమే మన కర్తవ్యం కావాలన్నారు. ముఖ్యంగా ఆయన సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్లుగా పరిపాలన సాగిందని తెలిపారు. కార్యక్రమంలో వీరబల్లి గ్రామ కమిటీ అధ్యక్షుడు ఆంజనేయులు రెడ్డి, తెలుగు యువత జిల్లా కార్యదర్శి నేతి రమేష్ బాబు, అసెంబ్లీ నియా జకవర్గ ఇంఛార్జి నేతి రామ్మొహన్, బిసి నాయకుటు సుధాకర్, రామక్రిష్ణం రాజు, వి ఆంజనేయులు, మైనార్టీ నాయకులు రహంతుల్లా, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## అభిమానుల మధ్య సుగవాసి ప్రసాద్‌బాబు జన్మదిన వేడుకలు



చిన్నమండెం, జనవరి 18(ప్రభాతవార్త):

మండల కేంద్రంలోని మకాన్ వద్ద టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు సుగవాసి ప్రసాద్‌బాబు జన్మదిన వేడుకలను టీడీపీ నాయ కులు, కార్యకర్తలు, అభిమానులు తమ అభిమాన నాయకుడు జన్మ దిన వేడుకలను అంగరంగ వైభవం గా నిర్వహించారు. మకాన్ వద్దకు చేరుకున్న సుగవాసి ప్రసాద్‌బాబుకు యువ కులు ఘనస్వాగతం పలుకుతూ బాణసంచాలు, మంగళవాయిద్యాలతో ర్యాలీగా మకాన్ వద్దకు చేరుకున్నారు. అనంతరం మైనార్టీ మత పెద్దలతో మకాన్‌లో ప్రత్యేక ప్రార్థనల అనంతరం మండల వ్యాప్తంగా తరలివచ్చిన అభిమానులు ఇలాంటి జన్మదిన వేడుకలను మరెన్నో జరుపుకుంటూ ప్రజా జీవితంలో మరెంతో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షిస్తూ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆయన అభిమానులు, నాయకులతో మాట్లాడుతూ రానున్న ఎన్నిక లలో వైసీపీ ప్రభుత్వానికి సాగనంపేందుకు ప్రతి కార్యకర్త ఒక సైనికుడిలా పనిచేయాలని చంద్రబాబునాయుడుకు రాయచోటి అసెంబ్లీ మరియు రాజంపేట పార్లమెంట్ అభ్యర్థులను గెలిపించి కానుకగా ఇవ్వాలని ఆయన విజ్ఞప్తి చేశారు. వైసీపీ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలను నమ్మించి మోసం చేసిందని మచ్చుకైనా ఒక అభివృద్ధి పనిచేయకుండా రానున్న ఎన్నికలలో ఏ మొహం పెట్టుకుని ఓట్లు అడుగుతారని నిలదీశారు. తెలుగుదేశం పార్టీ నిర్వహిస్తున్న కార్యక్రమాలకు ప్రజలు స్వచ్ఛందంగా వచ్చి మద్దతు తెలియజేయడం చూస్తుంటే రానున్న ఎన్నికలలో తెలుగుదేశం విజయదుందుభి మోగిస్తుందని ఆయన చెప్పుకొచ్చారు.

## కలికిరిలో ఘనంగా ఎన్టీఆర్ 28వ వర్ధంతి కార్యక్రమం

కలికిరి, జనవరి 18, ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని కలికిరి క్రాస్ 4రోడ్ల కూడలిలో తెదేపా వ్యవస్థాపకులు మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 28వ వర్ధంతి వేడుకలు గురువారం రాజంపేట పార్లమెంటు టీడీపీ జిల్లా ఉపాధ్యక్షులు వాసనూరి చంద్రశేఖర్, రాజంపేట పార్లమెంట్ టీడీపీ కురబ సంఘం కన్వీనర్ వి.జనార్ధన్‌గౌడ్, కలికిరి మండలం టీడీపీ ఉపాధ్యక్షులు రెడ్డప్పరెడ్డి ఆధ్వర్యంలో ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వాసనూరి చంద్రశేఖర్ మాట్లాడుతూ తెలుగు ప్రజల ఖ్యాతిని ఢిల్లీ వరకు తెలియజేసిన మహానేత నందమూరి తారక రామారావు అని ఆయన సేవలను గుర్తు చేశారు. బడుగు, బలహీన వర్గాల అభివృద్ధికి ఎన్టీఆర్ చేసిన సేవలు తెలుగు ప్రజలు మరవలేరన్నారు. ప్రతి తెలుగు ప్రజలు ఎన్టీఆర్‌ను ఆరాధ్య దైవంగా కొలుస్తున్నారన్నారు. కార్యక్రమంలో తెదేపా సీనియర్ నాయకులు కె.సహదేవరెడ్డి, ఎర్రంరెడ్డి, సర్పంచులు మర్రికుంటపల్లె పంచాయతీ సర్పంచ్ ఎ.రెడ్డిరామ్, పీలేరు నియోజకవర్గం టీడీపీ ఎస్సీ సెల్ అధ్యక్షులు అగస్తీశ్వర్, కలికిరి మండలం ఐటీడీపీ అధ్యక్షులు షబ్బీర్ హుసేన్, గుండ్లూరు టీడీపీ యువ నాయకులు హరినాథ్, కలికిరి మండలం టీడీపీ మైనార్టీ సెల్ అధ్యక్షులు మున్వర్ అలీ, మైనార్టీ నాయకులు ఇస్మాయిల్, అక్బర్, నాయకులు ప్రతాప్‌రెడ్డి, దేవేంద్రరెడ్డి, టీడీపీ సీనియర్ నాయకులు రవి యాదవ్,కార్యకర్తలు పాల్గొన్నారు.

## వికసిత్ భారత్ సంకల్పయాత్ర కార్యక్రమం విజయవంతం

కలికిరి, జనవరి 18, ప్రభాతవార్త



మండలంలోని గుట్టపాలెం పంచాయతీలో శుక్రవారం స్థానిక సర్పంచ్ ఆర్.వెంకటరెడ్డి అధ్యక్షతన వికసిత్ భారత్ సంకల్ప కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి బీజేపీ నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ దేశ ప్రజల కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి బీజేపీ నాయకులు ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమాన్ని స్థానిక సర్పంచ్ జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమం ప్రారంభించారు. అనంతరం కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పిం చారు. ఈ కార్యక్రమం ఎంపీడీవో గంగయ్య పర్యవేక్షణలో విజయవంతమైంది. ఈ కార్యక్రమంలో బిబీజేపీ అసెంబ్లీ కన్వీనర్ వెంకటరమణ, కలికిరి మండలం బీజేపీ అధ్యక్షులు నరేష్, బీజేపీ డీఎన్‌టీ జిల్లా కన్వీనర్ గణేష్, బీజేపీ మహిళా నాయకురాలు సుధారాణి, కలికిరి రైల్వేస్టేషన్ ఎస్సీసీ మెంబర్ మహేష్, కలికిరి మండలం ఉపాధ్యక్షులు శ్రీకాంత్, స్థానిక పంచాయతీ కార్యదర్శి గోపీ, కలికిరి మండలం ఏపీవో సుజాత, వ్యవసాయాధికారిణి మమతారెడ్డి, వికసిత్ భారత్ సంకల్పయాత్ర కోఆర్డినేటర్ వెంకటాద్రి, వీఆర్‌వో కదిరప్ప, హెల్త్ సూపర్‌వైజర్ హేమలత, 104 పైలెట్ సయ్యద్, డేటా ఎంట్రీ ఆపరేటర్ ఆశా, గుట్టపాలెం పంచాయతీ ఏఎన్ఎం రమాదేవి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## తెలుగుజాతి ముద్దుబిడ్డ ఎన్టీఆర్ చిరస్మరణీయుడు

### – మండల పార్టీ అధ్యక్షుడు రెడ్డప్పరెడ్డి

తంబళ్లపల్లె, జనవరి 18, ప్రభాతవార్త



ప్రపంచంలోని తెలుగు జాతి గర్వించదగ్గ ముద్దుబిడ్డ నందమూరి తారక రామారావు చిరస్మరణీయుడని మండల టీడీపీ అధ్యక్షుడు రెడ్డప్ప రెడ్డి కొనియాడారు. గురువారం మాజీ ఎమ్మెల్యే జి.శంకర్ యాదవ్ ఆదేశాల మేరకు తంబళ్ల పల్లె హరిత సర్కిల్‌లో ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయన అడుగుజాడలే పరమావధిగా నేడు చంద్రబాబునాయుడు తెలుగు జాతి ఖ్యాతి కోసం కృషి చేస్తున్నట్లు చెప్పారు. అనంతరం ప్రభుత్వా సుపత్రిలో వందలాది రోగులకు రొట్టెలు, పండ్లు పంచిపెట్టారు. కార్యక్రమంలో మహిళా నాయకురాలు సిద్దమ్మ, బేరి శ్రీనివాసులు, తెలుగు యువత గంగరాజు, కృష్ణమూర్తి నాయుడు, మాజీ జడ్పీటీసీ రామచంద్ర, సోమశేఖర్, నరసింహులు, చలపతి నాయుడు, తాతిరెడ్డి, గోపిదిన్నె సుధాకర్, కొట్టాలరెడ్డి సాబ్, నారాయణ, కోటకొండ గురుమూర్తి, మాజీ మల్లయ్యకొండ చైర్మన్ గంగులరెడ్డి, వెంకట రమణారెడ్డి, కన్నెమడుగు సోము, జనసేన నాయ కులు నరేంద్రరెడ్డి, మురళీ పాల్గొన్నారు.

## తంబళ్లపల్లెను వైకాపా చెర నుంచి కాపాడండి

### టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడుతో జయచంద్రారెడ్డి


బి.కొత్తకోట, జనవరి 18, ప్రభాతవార్త



తంబళ్లపల్లె నియోజకవర్గాన్ని వైకాపా అరాచక పాలన చెర నుంచి కాపాడి తెలుగుదేశం పార్టీ కంచుకోట తంబళ్లపల్లెలో విజయ బావుటా ఎగురవేసి పసుపు జెండా పాతేయ డానికి నిరంతరం అలుపెరగని కృషి చేయాలని మీకు మేము అండగా ఉంటామని రాష్ట్ర తెదేపా అధ్యక్షుడు కింజరపు అచ్చెన్నాయుడు టీడీపీ నాయకుడు దాసిరిపల్లి జయచంద్రారెడ్డి, పారిశ్రామికవేత్త మంత్రి గిరిధర్‌రెడ్డిలకు వెన్ను తట్టి ధైర్యం నూరిపోశారు. తంబళ్లపల్లె నియోజకవర్గం టీడీపీకి ఒకప్పుడు కంచుకోట అని తిరిగి దక్కించుకోవడానికి తెదేపా సీనియర్ నాయకులు, కార్యకర్తలు, జనసేన నాయకులతో కలిసి కష్టపడాలని తెలిపారు. ఈనెల 24వ తేదీ పీలేరులో జరిగే రా కదలిరా చంద్రబాబునాయుడు భారీ బహిరంగ సభకు తంబళ్లపల్లె నియోజకవర్గంలోని ఆరు మండలాల నుంచి భారీ జన సమీకరణ చేపట్టి సత్తా చాటాలని సూచించారు. ఈ సందర్భంగా జయచంద్రారెడ్డి ఆయనతో మాట్లాడుతూ తంబళ్లపల్లె నియోజకవర్గంలోని ఆరు మండలాల సమస్యలను కూలంకషంగా విశదీకరిస్తూ గత నాలుగున్నర ఏళ్లుగా వైకాపా పాలనలో అభివృద్ధి జరిగింది శూన్యమని తెలిపారు. నేను పార్టీలో చేరినప్పటి నుంచి నియోజకవర్గంలోని ఆరవు మండలాలలో టీడీపీ నాయకులు, కార్యకర్తలతో పాటు జనసేన నాయకులు, కార్యకర్తలతో మమేకమై అధికార పార్టీ నాయకుల ఆగడాలు, వైఫల్యాలను ప్రజలకు వివరించి ఎండగట్టడం జరుగుతోందన్నారు. టీడీపీ జాతీయ నాయకులు నారా చంద్రబాబునాయుడు, నారా లోకేష్‌లు ప్రకటించిన బాబు ష్యూరిటీ, భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని మారుమూల గ్రామాలలో ప్రతి గడపలో ప్రజల దృష్టికి తీసుకెళ్లి వారిని చైతన్యపరుస్తున్నట్లు చెప్పారు. అన్ని వర్గాల ప్రజలు వైకాపా పాలన పట్ల విసుగు చెందారన్నారు. తంబళ్లపల్లెలో వైకాపాను మట్టికరిపించి అత్యధిక మెజార్టీతో తెదేపా జెండా ఎగురవేసి తంబళ్లపల్లెను చంద్రబాబునాయుడుకు కానుకగా సమర్పిస్తామన్నారు.

## జయహో బీసీ మహాసభను జయప్రదం చేయండి

బి.కొత్తకోట, జనవరి 18, ప్రభాతవార్త



బి.కొత్తకోట నగర పంచాయతీ పరిధిలోని బీసీ కాలనీలోని షాదీ మహల్‌లో తెదేపా జాతీయ అధ్యక్షు డు నారా చంద్రబాబునాయుడు ఆదే శాల మేరకు మాజీ ఎమ్మెల్యే జి.శంకర్ యాదవ్ నేతృత్వంలో శుక్ర వారం జరిగే జయహో బీసీ మహా సభను విజయవంతం చేయాలని మండల టీడీపీ ప్రధాన కార్యదర్శి దేవరింటి కుమార్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తంబళ్లపల్లె నియోజకవర్గంలోని 6 మండలాలలోని బీసీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు పెద్దఎత్తున తరలివచ్చి తెదేపా బీసీలపై అధికార పార్టీ చేస్తున్న దౌర్జన్యాలు, భవిష్యత్తులో అధికార పార్టీని ఎలా ఎదుర్కోవాలో పార్టీ అధినాయకులు చేసే పలు సూచనలు, సలహాలు ఇస్తారని తెలిపారు.

## ఎన్‌టిఆర్‌తోనే తెలుగు జాతికి గుర్తింపు

మదనపల్లె, జనవరి 18 ప్రభాతవార్త :



తెలుగువారి గొప్పదనాన్ని ప్రపంచానికి చాటిన ఘనత ఎన్‌టిఆర్‌కే దక్కిందంటూ మాజీ ఎమ్మెల్యేలు దొమ్మలపాటి రమేష్, షాజహాన్ బాషా, తెలుగు యువత శ్రీరామ్ చినబాబులు గురువారం పట్టణంలో ఎన్‌టిఆర్ 28వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. తొలుత ఎన్‌టిఆర్ సర్కిల్‌లోని నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నందమూరి తారకరామారావుతో తెలుగుజాతికి ఎనలేని గుర్తింపు వచ్చిందని వారు తెలిపారు. చిత్ర పరిశ్రమల్లో, రాజకీయ రంగాల్లో మకు టంలేని మహరాజుగా వెలిగారన్నారు. నీరుగట్టువారిపల్లెలో పెద్ద ఎత్తున నాయకులు అన్నదానం చేశారు. కార్యక్రమంలో దొరస్వామి నాయుడు, రాటకొండ మధుబాబు, ఆర్‌జె.వెంకటేష్, భవానిప్రసాద్, ఖాదర్‌ఖాన్, ఎస్‌ఎ.మస్తాన్, మార్పూరి సుధాకర్ నాయుడు, మేకల రెడ్డిశేఖర్, పులిమహాలక్ష్మి, ప్రభాకర్, మురళి, బాబునాయుడు పాల్గొన్నారు.

## క్రీడల్లో గెలుపు ఓటములు సహజం

### ఇన్‌చార్జ్ నిస్సార్‌అహ్మద్, ఛైర్‌పర్సన్ మనూజారెడ్డి

మదనపల్లె, జనవరి 18 ప్రభాతవార్త :



క్రీడల్లో గెలుపు ఓటములు సహజమంటూ వైకాపా నియోజకవర్గ ఇన్‌చార్జ్ నిస్సార్‌అహ్మద్, మున్సిపల్ ఛైర్‌పర్సన్ మనూజారెడ్డి, కురవంక సర్పంచ్ పసుపులేటి చలపతి, మల్లయ్యకొండ మాజీ ఛైర్మెన్ కనుగొండ మద్దిరెడ్డిలు తెలిపారు. కురవంక గ్రామంలో గత రెండు రోజులుగా సర్పంచ్ చలపతి ఆధ్వర్యంలో జరుగుతున్న వాలీబాల్ టోర్నమెంటు గురువారం ముగిసింది. ఈ టోర్నమెంటులో గెలుపొందిన విజేతలకు మొదటి బహుమతి రూ.12వేలు, రెండవ బహుమతి రూ.6వేలు, మూడవబహుమతి రూ.3వేలు, నాల్గవబహుమతి రూ.1000ల చొప్పున బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ సంక్రాంతి పండగ సందర్భంగా చిప్పిలి వద్ద పసుపులేటి శశికుమార్, చిన్నాల ఆధ్వర్యంలో గ్రామీణ క్రీడల్లో భాగంగా వాలీబాల్ టోర్నమెంటు నిర్వహించడం అభినందనీయ మన్నారు. గ్రామాల్లో ఇలాంటి క్రీడలు జరగడం సంతోషకరమన్నారు. ప్రభుత్వం నిర్వహిస్తున్న ఆడుదాం ఆంధ్రా క్రీడాకారులకు కూడా సర్పంచ్ చలపతి ఉచిత భోజన వసతి కల్పించడం సంతోష కరమన్నారు. కార్యక్రమంలో జడ్పిటిసి ఉదయ్ కుమార్, కౌన్సిలర్ గిరిజా సాయిశేఖర్‌రెడ్డి, వైసిపి నాయకులు సాయి, రమణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎన్‌టిఆర్ వర్ధంతి

రామసముద్రం, జనవరి 18 ప్రభాతవార్త:



రామసముద్రం మండలంలో తెలుగుదేశం పార్టీ స్థాపకులు, పేద బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, నటసార్వభౌములు స్వర్గీయ నందమూరి తారక రామారావు 28వ వర్ధంతిని ఘనంగా టిడిపి నాయకలు జరుపుకొన్నారు. గురువారం స్థానిక టిడిపి మండల అధ్యక్షులు విజయగౌడు ఆధ్వర్యంలో అంబే ద్కర్ సర్కిల్ వద్ద ఎన్‌టిఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రభుత్వ వైద్యశాలలోని రోగులను పరామర్శించి పాలు, పండ్లు, బ్రెడ్లు అందజేశారు. కార్యక్రమంలో నారాయణరెడ్డి, క్రిష్ణమరాజు, చిన్ను స్వామి, క్లస్టర్ ఇన్‌చార్జ్ గజ్జెల సీతయ్య, మాజీ జడ్పిటిసి శివశంకర, బందెల శివ, సుధాకర్‌రెడ్డి, రాజేష్‌స్వామి, మైనార్ట నాయకులు అన్సర్‌బాషా, డాక్టర్ శివ, బోయవీధి రమణ, డిస్ క్రిష్ణప్ప, వాల్మికికిట్ట, సుబ్బు, ఎల్.శివ, శ్రీకాంత్, టేకుపల్లె రమణ, మండల నాయకులు, కార్యకర్తలు నివాళులర్పించన వారిలో కలరు.

## పాడిఆవుల వరుస దొంగతనాలు

రామసముద్రం, జనవరి 18 ప్రభాతవార్త :



మండలంలో రెండు రోజులుగా పాడి ఆవులు వరుసగా దొంగతనాలకు గురవుతున్నాయి మంగళవారం రాత్రి మండలంలోని తిరుమల రెడ్డిపల్లె గ్రామానికి చెందిన హరీష్ అనే రైతుకు చెందిన ఓ పాడి ఆవును గుర్తు తెలియని వ్యక్తులు అపహరిం చుకుపోయారు. ఆవు విలువ రూ.లక్ష వరకు ఉంటుందని తెలిపారు. రైతు పోలీసులకు ఫిర్యాదుచేశారు. ఇదిలా ఉండగా బుధవారం రాత్రి అదే గ్రామానికి చెందిన రైతు వెంకటప్పకు చెందిన ఆవును దొంగలు అపహరించుకు పోయారు. విషయంపై గ్రామస్థులు అప్రమత్తమై ద్విచక్రవాహనాలలో వెళ్లి గ్రామం చుట్టూ వెతకడం ప్రారంభించారు. ఇది పసిగట్టిన దొంగలు ఆవును గ్రామంలోని చెరువులో ముళ్ళపొదల్లో వదలి పారిపోయారు. ఇలాంటి ఘటనలు జరుగుతుంటే రైతులు జంకుతున్నారు. పోలీసులు గ్రామాల్లో నిఘా ఏర్పాటు చేసి వరుస దొంగతనాలకు కళ్ళె వేయాలని రైతులు కోరుతున్నారు.

## ఆరుగురు కోడిపందెంగాళ్ళు అరెస్టు

రామసముద్రం, జనవరి 18 ప్రభాతవార్త :

రామసముద్రం మండలంలోని దిగువబోయపల్లి, ఆర్‌నడింపల్లె పంచాయితీలో కోడిపందెం ఆడుతున్న ఆరుమందిని గురువారం అరెస్టు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. కోడిపందాళ్లను చెంబకూరు గ్రామంలోని బీడుభూముల్లో ఆడుతున్న ఆరుగురుని అరెస్టు చేసి వారి నుంచి రెండు కోళ్ళు, రూ.4060లు స్వాధీనం చేసుకోవడం జరిగిందని ఎస్ఐ తెలిపారు.

## ఘనంగా తారకరామారావు 28వ వర్ధంతి

పీలేరు, జనవరి 18 ప్రభావార్త



తెదేపా వ్యవస్థాపక అధ్యక్షులు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ సీఎం విశ్వవిఖ్యాత నటసార్వభౌమ స్వర్గీయ శ్రీనందమూరి తారకరామారావు 28వ వర్ధంతి సందర్భంగా పట్టణంలోని తెదేపా కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి తెదేపా శ్రేణులు నివాళులు అర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగువారి ఆత్మగౌరవం, ప్రపంచ వ్యాప్తంగా తెలుగు వారికి గుర్తింపు తెచ్చిన మహనీ యులు, తెలుగు తనానికి నిలువెత్తు నిదర్శనం దేశంలో సంక్షేమ పాలనకు ఆద్యులు ఒకే ఒక జీవితం రెండు తిరుగులేని చరిత్రలుస కషి పట్టుదల క్రమ శిక్షణ అనే ఆయుధాలతో ఒక రైతు బిడ్డ సాధించిన అద్వి తీయ విజయానికి ప్రతీక అసాధ్యాలను సుసాధ్యాయులుగా మలిచిన మహాయోధులు అన్నారు. కార్య క్రమానికి తెదేపా శ్రేణులు, అను బంధ సంఘాలు నల్లారి అభిమానులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

### శ్రీలక్ష్మీ వద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం

శ్రీలక్ష్మీ వద్ధాశ్రమంలో జెట్టి దుర్గా ప్రసాద్ ఆధ్వర్యంలో ఆంధ్రుల ఆరాధ్య దైవం మాజీ సీఎం చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. వద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా నాయకుడిగా ఒకే జీవితంలో రెండు చరిత్రలు సష్టించిన శకపురుషుడు ఎన్టీఆర్ ప్రజాహిత పాలనకు సంక్షేమ పథకాలకు ఆద్యుడిగా తెలుగువారి ఆత్మ గౌరవానికి ప్రతీకగా జాతీయ రాజకీయాలకు సరికొత్త దిశా నిర్దేశం చేసిన ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా ఆ మహనీయునికి స్మతి నివాళులు అర్పించారు.

## రాందాస్ ఆధ్వర్యంలో జనంలోకి జనసేన

నిమ్మనపల్లె, జనవరి 18 ప్రభాతవార్త :



నియోజకవర్గంలోని నిమ్మనపల్లె మండలం తవళం గ్రామంలో జనం లోకి జనసేన కార్యక్రమాన్ని గురువారం జనసేన రాయలసీమ కోకన్వీనర్ గంగారపు రాందాస్‌చౌదరి అధ్యక్షతన జరిగింది. వీరి ఆధ్వర్యంలో ఇంటింటికి టిడిపి, జనసేన కరపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో టిడిపి, జనసేన కూటమితో ఎవరికి టిక్కెట్లు ఇచ్చినా గెలిపించుకోవాలని సూచంచారు. జగన్ ప్రభుత్వంలో ప్రజలు అరాచకపాలనను తరిమికొట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల జనసేన పార్టీ అధ్యక్షులు ప్రదీప్‌సింగ్, ప్రధాన కార్యదర్శి జనార్ధన్‌ల ఆధ్వర్యంలో జిల్లా ప్రధాన కార్యదర్వ జంగాల శివరామ్, రాష్ట్ర చేనేత ప్రధాన కార్యదర్శి ఆడపా సురేంద్ర, తెలుగుదేశం నాయకులు సర్పంచ్ రెడ్డిప్ప, మాజీ ఎంపిటిసి రెడ్డప్ప, మాజీ ఆసుపత్రి ఛైర్మన్ శ్రీపతి, ముస్టూరు పంచాయితీ మాజీ సర్పంచ్ రమణ, జనసేన మహిళా నాయకులు ప్రధాన కార్యదర్శి రెడ్డమ్మ, సరోజమ్మ, కొలిమి ప్రసాద్‌కుమార్, నిమ్మనపల్లె అఫ్రోజ్‌బాబీ, సుహాయల్ తదితరులు పాల్గొన్నారు.

## నిమ్మనపల్లెలో ఎన్‌టిఆర్ వర్ధంతి

నిమ్మనపల్లె, జనవరి 18 ప్రభాతవార్త:



నిమ్మనపల్లె మండలంలో తెలుగుదేశం పార్టీ స్థాపకులు, పేద బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, నటసార్వభౌములు స్వర్గీయ నందమూరి తారక రామారావు 28వ వర్ధంతిని ఘనంగా టిడిపి నాయకలు జరుపుకొన్నారు. గురువారం మాజీ ఎంపిపి రెడ్డప్పరెడ్డి ఆధ్వర్యంలో ఎన్‌టిఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రభుత్వ వైద్యశాలలోని రోగులను పరామర్శించి పాలు, పండ్లు, బ్రెడ్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు లక్ష్మన్న, రామక్రిష్ణ, మల్లికార్జునయాదవ్, చంద్ర, రాజన్న, రెడ్డప్ప, విజయ్, శ్రీపతి, రమణ, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఉపాధ్యాయుడు మృతి

మదనపల్లెక్రైం, జనవరి 18 ప్రభాతవార్త :



శ్రీనివాసులు (ఫైల్)

రోడ్డు ప్రమాదంలో ఉపాధ్యా యుడు మృతి చెందిన సంఘటన గురువారం జరిగింది. తాలుకా పోలీసుల కథనం మేరకు వివరాలిలా వున్నాయి. మదనపల్లె పట్టణం ఎగువకురవంకకు చెందిన శ్రీనివా సులు (53) అంగళ్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయుడుగా పనిచేస్తున్నాడు. ఇతను స్వంత పనుల నిమిత్తం కుమారుడు బిపిన్ (18)తో కలిసి ద్విచక్రవాహనంలో తిరుపతికి వెళ్లారు. అనంతరం బుధవారం రాత్రి తిరిగి స్వగ్రామంకు వస్తుండగా మార్గ మధ్యంలోని సిటిఎం వద్ద ఆపి వున్న ట్రాక్టర్‌ను ఢీకొన్నాడు. ఈప్రమాదంలో కుమారుడు బిపిన్‌కు స్వల్పగాయం కాగా, శ్రీనివాసులు తీవ్రంగా గాయపడ్డాడరు. తీవ్రంగా గాయపడిన శ్రీనివాసులును 108 వాహనంలో మదనపల్లె జిల్లా ఆస్పత్రికి తరలించారు. చికిత్సలు చేసిన వైద్యులు అతని పరిస్థితి విషమంగా వుందని తిరుపతికి రెఫర్ చేశారు. తిరుపతిలో చికిత్సలు పొందుతూ శ్రీని వాసులు గురువారం ఉదయం మృతిచెందాడు. తాలుకా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ శేఖర్ తెలిపారు.

## 50 మంది తెదేపాలో చేరిక

పీలేరు, జనవరి 18 ప్రభాతవార్త



కలికిరి నగిరిపల్లెలో గుర్రంకొండ మండలం తరిగొండ రామాపురంకు చెందిన 50 మందికి పైగా యువత తెదేపా తీర్థం పుచ్చుకున్నారు. వీరిని తెదేపా జాతీయనేత నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి గురువారం తన స్వగహంలో సాదరంగా ఆహ్వానించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 24వ తేదీన పీలేరులో జరిగే రా.. కదలిరా.. పేరుతో జరగనున్న చంద్రబాబు బహిరంగ సభకు యువత ద్విచక్రవాహనాల్లో తరలిరావాలని కోరారు. యువతీయువకులకు ఉద్యోగ అవకాశాలు ప్రజల సంక్షేమం రాష్ట్ర అభివద్ధికోసం వచ్చే ఎన్నికల్లో తెదేపా గెలిపించాలని కోరారు. ఈకార్యక్రమంలో సర్పంచి ఆనంద్, ప్రభాకర్, రమణ, గోవర్దన్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వామి వివేకానంద జన్మదిన వారోత్సవాలు

పీలేరు, జనవరి 18 ప్రభాతవార్త



షీ సంస్థ ఆధ్వర్యంలో గురువారం నెహ్రూయువ కేంద్రం కడప అన్న మయ్య జిల్లాల వారి ఆదేశాల మేరకు స్థానిక ఎంజేఆర్ ఇంజినీరింగ్ కళాశాల నందు స్వామి వివేకానంద జన్మదిన వారోత్సవాలను నిర్వహించారు. స్వామి వివేకానంద వారి ఉపదేశాలను వారి జీవన విధానాన్ని వారు అనుసరించిన హిందూ మార్గాన్ని గురించి పలువురు వక్తలు కొనియాడారు. ఈకార్యక్రమంలో షీ సంస్థ అధ్యక్షురాలు డాక్టర్ పీవీఎస్ లక్ష్మీ మాట్లాడుతూ యువతలో యోగా ద్వారా శాంతిని ఏవిధంగా పెంపొందించి వారి ఆశయాలు ఎలా నెరవేర్చు కోవాలని తెలియజేశారు. సీనియర్ అడ్వకేట్ నేషనల్ స్టాండింగ్ కౌన్సిల్ చంద్రశేఖర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ ఎన్.వి.చలపతి, షీ సంస్థ న్యాయ సలహాదారు డాక్టర్ రాయల సుధాకర్‌లు పాల్గొన్నారు. ఎంజేఆర్ కళాశాల సిబ్బంది నుంచి ప్రిన్సిపాల్ కాసిం హాస్టల్ వార్డెన్ రూపాదేవి తదితర బోదన, బోధనేతర సిబ్బం ది పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిధిగా విచ్చేసిన చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ స్వామివివేకానంద వారి జీవితం అన్ని వయస్సులు, తరగతుల వారందరికి ఆచరణీయమని, స్వామి వివేకానంద ప్రసంగాలు ఉపదేశాలు ఎంతో స్ఫూర్తిదాయమని కొనియాడారు. వైస్ ఎంపీపీ ఎన్‌వి.చలపతి మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు అలవర్చుకోకుండా స్వామి వివేకానంద సూచించిన విధంగా దేశభక్తి, ఆధ్యాత్మిక విషయాలపై ఎక్కువ శ్రద్ధచూపాలని కోరారు. పీవీఎస్ లక్ష్మీ స్వామి వివేకానందుల వారి సూక్తులను విద్యార్థులకు బోధించి వారి వద్ద నుంచి సూక్తుల సారాంశాన్ని రాబట్టారు. మనమందరం రాబోయే రోజులలో స్వామి వివేకానంద వారి జీవన విధానాన్ని విజ్ఞానాన్ని ఆదర్శ భావాలను కచ్చితంగా పాటిస్తామని వారి చేత ప్రమాణం చేయించారు.

## అంబేద్కర్ విగ్రహావిష్కరణకు తరలిన మండల నాయకులు


రామసముద్రం, జనవరి 18 ప్రభాతవార్త :



మండలం నుంచి ఎస్‌సి, ఎస్‌టి, మైనార్టీ, బిసి నాయకులు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణకు సుమారు 50మంది సభ్యులతో మండల పరిషత్ కార్యాలయం నుండి గురువారం బయలుదేరి వెళ్ళారు. ఈ కార్యక్రమాన్ని ఎంపిడిఓ నారాయణస్వామి ప్రారంభించారు. ఇందులో వైసిపి సచివాలయ కన్వీనర్ భాస్కర్, దళిత సీనియర్ నాయకులు గుర్రప్ప, ఎస్‌సిసెల్ అధ్యక్షులు క్రిష్ణప్ప, నారాయణస్వామి, మాలమహానాడు అధ్యక్షులు అంబరీష్, మైనార్టీ యువ నాయకులు సమీ, బీసి యువకులు అరుణ్, రమణ, వార్డు మెంబర్ వెంకటేష్, శంకరప్ప, వైసిపి నాయకులు, కార్యకర్తల పాల్గొన్నారు.

## తెలుగు జాతి ఆరాధ్య దైవం ఎన్టీఆర్

లక్కిరెడ్డిపల్లె, జనవరి 18, ప్రభాతవార్త



తెలుగు జాతి ఆరాధ్య దైవం నందమూరి తారక రామారావు అని తెదేపా రాయచోటి నియోజకవర్గ బాధ్యుడు ఆర్.రమేష్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. ఎన్టీఆర్ 28వ వర్ధంతి వేడుకను లక్కిరెడ్డిపల్లెలోని ఆయన స్వగృహంలో ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలుగు జాతి ఖ్యాతిని తెలుగు వారి ఆత్మగౌరవాన్ని ఆంధ్రుల ఆత్మవిశ్వాసాన్ని భారతదేశంలో ఎన్ని రాష్ట్రాలకు చాటి చెప్పిన మహ నీయుడని తెలుగు జాతి ఉన్నంత కాలం తెలుగువారి గుండెల్లో ఎన్టీఆర్ ఎప్పటికి నిలిచిపోతారని ఆయన సేవలను కొనియాడారు. ఎన్టీఆర్ స్ఫూర్తితో రానున్న సార్వత్రిక ఎన్నికల్లో తెదేపా అఖండ మెజార్టీతో గెలిపించడానికి ప్రతి కార్యకర్త సైనికుల్లా పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చెండ్రాయుడు, రాజంపేట పార్లమెంటు ప్రధాన కార్యదర్శి షఫీ నాయక్, గౌస్‌పీర్ తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ బహిరంగ సభను జయప్రదం చేయండి

బద్వేలు, జనవరి18 (ప్రభాతవార్త )



కడపజిల్లా కమలాపురంలో టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్ర బాబునాయుడు ఆధ్వర్యంలో నిర్వహించబోయే భారీ భహిరంగ సభను జయ ప్రదం చేయాలని మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, ఆమె తనయుడు యువనేత రితేష్ రితేష కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం స్థానిక టీడీపీ కార్యా లయంలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ టీడీపీకి పునర్వైభవం రాబోతుందని, రాబోయే ఎన్నికలలో టీడీపీ గెలుపు తధ్యమని వారు ఆకాంక్షించారు. దీనిని బలపరుస్తూ నిర్వహించ బోయే భారీ బహిరంగ సభలను టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చి సభను జయప్రదం చేయాలని సూచించారు. చంద్రబాబు బాబు ష్యూరిటీ- భవిష్యత్తు గ్యారెంటీ అనే కార్యక్రమం విజయవంతంగా సాగుతుందన్నారు. ఎక్కడచూసినా రాష్ట్రంలో తెలుగుదేశానికి పూర్వవైభవం వస్తుందని, నాయకులలో, కార్యకర్తలలో ఉత్సాహం రెట్టింపవుతోందన్నారు. చంద్రబాబు కడపజిల్లా పర్యటనను ప్రతి ఒక్కరూ విజయవంతం చేయాలని నాయకులు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు వెంగళరెడ్డి, రూరల్ అధ్యక్షులు రవికుమార్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ పార్థసారథి, మహేశ్వరరెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, నరసింహారెడ్డి, బద్వేలు, అట్లూరు టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## షర్మిల రాక కాంగ్రెస్‌లో ఉత్సాహాన్ని నింపుతోంది

### :మాజీ ఎమ్మెల్యే కమలమ్మ


బద్వేల్, జనవరి18 (ప్రభాతవార్త):



కాంగ్రెస్ పార్టీ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షురాలిగా షర్మిల ఎంపిక కావడం సంతోష దాయకమని కాంగ్రెస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే కమలమ్మ అన్నారు. గురువారం ఆర్‌అండ్‌బి అతిథిగృహంలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆమె మాటాడుతూ కాంగ్రెస్ పార్టీకి షర్మిల రాక పూర్వవైభవం తెస్తుందని భావిస్తున్నామన్నారు. ఇప్పటికే రెండు పార్టీలతో ప్రజలు విసిగిపోయారని రాబోయే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఏపీలో పూర్వ వైభవం చాటేందుకు సమిష్టిగా కృషిచేస్తామన్నారు. రాజశేఖర్‌రెడ్డి ఆశయాలు కాంగ్రెస్‌పార్టీ ముందుకు తీసుకెళ్తుందని ఇప్పుడు వారి కుమార్తె షర్మిల రాకతో పార్టీకి దూరమైన నాయకులందరూ పార్టీలోకి వచ్చే అవకాశాలు ఉన్నాయని ఈ ఎన్నికలలో తమ సత్తా చాటుతామన్నారు. ఇప్పటికే దేశంలోని అనేక రాష్ట్రాలలో కాంగ్రెస్ హవా చాటుతోందని, ఏపీలో కూడా సత్తా చాటేందుకు సమిష్టిగా నాయకులందరూ కృషిచేసి కాంగ్రెస్‌కు పూర్వవైభవం తెచ్చేందుకు ఎనలేని కృషిచేస్తామన్నారు. షర్మిల రాకతో పార్టీలో నాయకుల, కార్యకర్తల ఉత్సాహం రెట్టిం పు అవతుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అచ్యుత రాజు, మాబాష, చిన్నారెడ్డి పాల్గొన్నారు.

## వికసిత్ భారత్ సంకల్పయాత్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి: సర్పంచ్

కలికిరి, జనవరి 18, ప్రభాతవార్త



మండలంలోని మర్రికుంటపల్లె పంచాయతీలో శుక్రవారం జరగనున్న వికసిత్ భారత్ సంకల్పయాత్ర కార్యక్రమాన్ని సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు మహిళా సంఘాలు, హెల్త్‌సెంటర్ వైద్య సిబ్బంది విజయవంతం చేయాలని సర్పంచ్ ఎ.రెడ్డిరామ్ పేర్కొన్నారు. గురువారం పంచాయతీ కార్యా లయంలో వికసిత్ భారత్ సంకల్పయాత్ర కార్యక్రమంపై సిబ్బందితో సమావేశం నిర్వహించారు. సర్పంచ్ భారత సంకల్ప యాత్రపై సమీక్షించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి గాయత్రి, మొరంకిందపల్లె పంచాయతీ సచివాలయ కార్యదర్శి జనీఫా రాణి, ఏఎన్ఎం రమాదేవి, ఎంఎల్‌హెచ్‌పీ సాహిదా, ఆశా కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది వాలంటీర్లు పాల్గొన్నారు.

## ఎస్సై ఎస్‌కే రహీముల్లాకు ఘనంగా వీడ్కోలు



కలికిరి, జనవరి 18, ప్రభాతవార్త:

కలికిరి ఎస్సైగా విధులు నిర్వహించి కేవీ పల్లి ఎస్సైగా బదిలీ అయిన ఎస్.కే రీహీముల్లాను సిబ్బంది ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా పోలీసు స్టేషన్‌లో గురువారం ఎస్సైని ఘనంగా దుశ్శాలువాతో సన్మానించారు. కలికిరికి ఆరు నెలలప్పుడు ఎస్సైగా బాధ్యతలు చేపట్టి అతి తక్కువ కాలంలోనే శాంతిభద్రతల పరిరక్షణలోనూ, దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న అనేక కేసులను తన సాంకేతిక నైపుణ్యంతో దర్యాప్తు చేసి పూర్తి చేయడం జరిగింది. పలువురు నిందితులను రిమాండ్‌కు పంపడం, చోరీ కేసులు చేధించి నగదును బాధితులకు అప్పగించడంలో ఎస్సై రహీముల్లా చురుగ్గా వ్యవహరించారు. ఎస్సై కలికిరి మండల ప్రజలకు అందించిన సేవలు ఎంతో అభినందనీయమని పోలీసు సిబ్బందితో పాటు వివిధ రాజకీయ పార్టీల నాయకులు సైతం ఎస్సై సేవలపై సంతృప్తి వ్యక్తం చేయడం జరిగింది. కార్యక్రమంలో ఏఎస్సైలు మధుసూదనాచార్యులు, మహబూబ్ బాషా, హెడ్ కానిస్టేబుళ్లు రాజేంద్రప్రసాద్, మనోహర్, రఫీ, మదనమోహన్‌రెడ్డి, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## గంగమ్మ జాతర వారాంతపు పూలు, టోలుగేట్ వేలం పాట

లక్కిరెడ్డిపల్లె, జనవరి 18, ప్రభాతవార్త:

మార్చి నెల 11, 12 తేదీల్లో జరగబోవు గంగమ్మ జాతరకు సంబంధించిన వారాంతపు పూలు, టోలుగేటుకు సంబంధించి వేలం పాటు గురువారం స్థానిక గంగమ్మ దేవాలయంలో నిర్వహించారు. ఏడాది పాటు విడిది దినాల్లో పూల విక్రయం కోసం వేలం పాట నిర్వహించగా రూ.1.90లక్షలు అలాగే ఏడాది పాటు విడిది దినాల్లో టోలుగేటు రూ.75వేలు, తలనీలాలు రూ.4లక్షలు ఆదాయం వచ్చినట్లు ఆలయ కార్యనిర్వాహక అధికారి రవీంద్ర తెలిపారు. డిసెంబరు నెలలో నిర్వహించిన కొబ్బరికాయల, టోల్‌గేట్, తలనీలాలకు సంబంధించి మొత్తం ఈ ఏడాది జాతర ఆదాయం రూ.34,25,500 వచ్చినట్లు పేర్కొన్నారు. జాతరలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో చర్మేన్‌సామాల నరసింహారెడ్డి, సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

## వాహనదారులను అప్రమత్తం చేయడమే భద్రతా వారోత్సవాల ముఖ్య ఉద్దేశ్యం

బద్వేలు రూరల్ , జనవరి18(ప్రభాతవార్త ):

మనం ఎంత జాగ్రత్తగా వెళ్తున్నా ఎదురుగా వస్తున్న వాహనాలు సరైన రీతిలో రాకపోతే ప్రమాదం భారిన పడాల్సిన దుస్థితి ఏర్పడుతుందని ఆర్టీసీ డిపోమేనేజర్ ఎ.శ్రీనివాసరావు పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక ఆర్టీసీ డిపో గ్యారేజ్ నందు రోడ్డు భద్రతా మోసోత్సవాలను నిర్వహించడం జరిగింది. ఈకార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ కేంద్రప్రభుత్వం ఏర్పాటు చేసిన రోడ్డు భద్రతా మాసోత్సవాలు ఈ నెల 15వ తేదినుంచి ఫిబ్రవరి 14వ తేది వరకు ఏర్పాటు చేయడం నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రతిడ్రైవర్ నిబంధనలు పాటిస్తూ జాగ్రత్తగా బస్సులు నడపాలని సురక్షితంగా గమ్యస్థానంకు చేర్చాలని తెలిపారు.

## నగదును స్వాధీనం చేసుకున్న పోలీసులు

పోరుమామిళ్ల , జనవరి18 (ప్రభాతవార్త ):

మండలంలోని మల్లకత్తువ వద్ద చేస్తున్న వాహనాల తనిఖీలలో బాగంగా గురువారం రూ.5,19,450లు నగదు స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న నగదుకు ఎలాంటి బిల్లులు లేకపోవడంతో ఈ డబ్బును ఇన్‌కమ్ టాక్స్ అధికారులకు పంపినట్లు తెలిపారు.

## చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ది సాధ్యం

బద్వేలు రూరల్ , జనవరి18 (ప్రభాతవార్త ):



తెలుగుదేశం పార్టీ జాతీయ నాయకులు, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుతోనే రాష్ట్రాభివద్ది సాధ్యమవుతుందని 17వవార్డు టీడీపీనాయకులు బసివిశ్రీనివాసులు అన్నారు. ఈ సందర్భంగా గురువారం టీడీపీ నాయకులు బసివి శ్రీనివాసులు ఆధ్వర్యంలో 17 వ వార్డులో బాబుషూ ్యరిటీ-భవిష్యత్తు గ్యారెంటి కరపత్రాలను అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్రం అన్ని విధాలా అభివృద్ధి చెందాలంటే చంద్రబాబుతోనే సాధ్యమవుతుందన్నారు. వైసీపీ పరిపాలనను ప్రజలపై అనేకభారాలు పడి ప్రజలు అనేక కష్టనష్టాలు పడుతున్నారన్నారు. గత టీడీపీ హయాంలో ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అందజేయడమే కాకుండా ఎలాంటి భారాలు మోపకుండా పరిపాలన ఉండేదని నేడు జగనన్న ఇస్తున్న పథకాలు అంతకు రెండింతలు రెట్టింపు ప్రజల వద్ద నుంచి అనేక పన్నుల రూపంలో రాబడుతున్నారని, ఇవ్వన్ని ప్రజలు గమనిస్తూనే ఉన్నారన్నారు. మరోసారి చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి అయ్యేలా ప్రజలందరూ ఆశీర్వదించాలని వారు కోరారు. ఆ కార్యక్రమంలో బసివి ఆదెయ్యతో పాటు పలువురు పాల్గొన్నారు.

## ఘనంగా ఎన్టీఆర్ 28వ వర్ధంతి వేడుకలు

– పలు సేవా కార్యక్రమాలు చేపట్టిన తెదేపా నేతలు




కడప వైద్యవిభాగం, జనవరి 18, ప్రభాతవార్త:

మహానేత తెదేపా వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు 28వ వర్ధంతి వేడుకలు గురువారం తెదేపా నేతలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. 6వ డివిజన్ కొండాయపల్లె ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. అలాగే అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి మాజీ రాజ్యసభ సభ్యులు ప్రస్తుత ఎమ్మెల్సీ రామచంద్రయ్య పాల్గొన్నారు. కడప నియోజకవర్గ మాజీ ఇన్‌ఛార్జి వి.ఎస్.అమీర్‌బాబు, మాజీ జడ్పీ వైస్‌ఛైర్మన్ ఆలంఖాన్‌పల్లె లక్ష్మిరెడ్డి, తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బాలిశెట్టి హరిప్రసాద్, తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సింగారెడ్డి గోవర్ధన్‌రెడ్డి, దుర్గాప్రసాద్, సింగిల్ విండో మాజీ అధ్యక్షులు మన్‌మోహన్‌రెడ్డి, 49వ డివిజన్ కార్పొరేటర్ ఉమాదేవిలు మాట్లాడుతూ ఎన్టీఆర్ ఎంతో మహోన్నతమైన వ్యక్తి తెలుగు వారి ఆత్మగౌరవాన్ని కాపాడిన వారన్నారు. కొండాయపల్లెలో ఎన్టీఆర్ విగ్రహ వ్యవస్థాపకులు మన్నెం చలపతి రావు నాయుడు, కడప నగర ఉపాధ్యక్షులు మరియు ప్రముఖ న్యాయవాది లింగాల శివశంకర్‌రెడ్డి, ఇప్పర్ల నాగేంద్రనాయుడు, వేలూరు వెంకట శేషయ్య నాయుడు, కొల్లి రామసుబ్బయ్య నాయుడుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్ర మం, రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కడప జిల్లా అధికార ప్రతినిధి ఆమూరి బాలదాసు, కడప నగర ఉపాధ్యక్షులు మరియు 15వ డివిజన్ ఇన్‌ఛార్జి కొండా సుబ్బయ్య, సునీత రాయల్, కడప తెలుగు యువత నగర అద్యక్షులు మేకల వెంకటేష్ యాదవ్, పలు డివిజన్ల ఇన్‌ఛార్జిలు, తెదేపా నాయకులు, కార్యకర్తలు, తెదేపా మహిళా నాయకురాళ్లు, ప్రజలు పాల్గొన్నారు.

## సమగ్ర కుష్ఠు వ్యాధిగ్రస్థులను గుర్తించండి

– కడప జిల్లా లెప్రసీ అధికారిని డా.శైలజ

రామాపురం, జనవరి 18, ప్రభాతవార్త:



సమగ్ర కుష్టివ్యాధిగ్రస్థులను గుర్తించాలని కడప జిల్లా లెప్రసీ అధికారిణి డా.శైలజ అన్నారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని గురువారం ఆమె ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సక్రమంగా కుష్టు వ్యాధి కలిగిన వారికి మందులు సక్రమంగా సరఫరా చేయాలన్నారు. ఈ రోజు 20 మంది అనుమానితులను ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి పిలిపించి వైద్య పరీక్షలు చేయగా రెండు కేసులు బయటపడినట్లు ఆమె దృష్టికి తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు వినోద్‌కుమార్ దివ్యశ్రీ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## రా కదలిరా కమలాపురంలో చంద్రబాబు సభను జయప్రదం చేద్దాం

టిడిపి ఇన్చార్జ్ జీవి ప్రవీణ్‌కుమార్ రెడ్డి పిలుపు

ప్రొద్దుటూరు, జనవరి 18, ప్రభాతవార్త:



టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు వైసిపి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ ప్రజలను చైతన్యవంతం చేసేలా చేపట్టిన రా కదలిరా పేరుతో కమళాపురంలో నిర్వహించ తలపెట్టిన బహిరంగ సభను విజయవంతం చేసేందుకు తరలిరావాలని టిడిపి ఇన్చార్జ్ జీవి ప్రవీణ్‌కుమార్ రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం తన కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ జగన్ ప్రభుత్వ అరాచక పాలనను ప్రతిపక్ష కక్ష సాధింపు చర్యలను ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టి ప్రజలను చైతన్యవంతులు చేయడమే లక్ష్యంగా రాష్ట్రవ్యాప్తంగా టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు శ్రీకారం చుట్టారన్నారు. కడప జిల్లా కమళాపురంలో 19న శుక్రవారం నిర్వహించే రా కదలిరా బహిరంగ సభకు ప్రొద్దుటూరు నియోజికవర్గం నుండి సుమారు 10వేల మందితో తరలి వెళుతున్నట్లు తెలిపారు. సీఎం సొంత జిల్లా నుండే ప్రజలు బుద్ధిచెప్పేలా ఎన్నికల శంఖారావం పూరించి చంద్రబాబు బహిరంగ సభకు అవేశంగా పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో టిడిపి నాయకులు బండి విజయభాస్కర్‌రెడ్డి, కౌన్సిలర్ వైఎస్ మహమ్మద్‌గౌస్, జబీవుల్లా తదితరులు పాల్గొన్నారు.

## అవకాశం ఇవ్వండి అభివృద్ది చేసి చూపిస్తా

వైసిపి ఇన్‌చార్జ్ నిస్సార్‌అహ్మద్

మదనపల్లె, జనవరి 18 ప్రభాతవార్త :



ఒక్క అవకాశం ఇవ్వండి, మదనపల్లె నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి చూపిస్తానంటూ వైసిపి ఇన్‌చార్జ్ నిస్సార్‌అహ్మద్ తెలిపారు. గురువారం సొసైటికాలనీలోని వైకాపా కార్యాలయంలో స్థానిక విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలనకు గ్రామాల్లో సంపూర్ణ మద్దతు లభిస్తొందని, ఎంపి మిథున్‌రెడ్డి సహకారం, మేధావుల సూచనలు, ప్రతి ఒక్కరి సహకారంతో మదనపల్లె నియోజకవర్గంలోని గ్రామ స్తాయి నుంచి అభివృద్ధి చేసి చూపిస్తానని తెలిపారు. నియోజకవర్గంలో ఏ గ్రామానికి వెళ్ళినా ప్రజల మన్ననలు, ఆదరణ సంపూర్ణంగా లభిస్తున్నాయని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే ఎంపి మిథున్‌రెడ్డి, మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిల సహకారంతో నియోజకవర్గాన్ని ఆదర్శవంతంగా అభివృద్ధి చేస్తానన్నారు. ప్రజలకు అందరికి అందుబాటులో ఉండి ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తానన్నారు. గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా ముఖ్యమంత్రి నవరత్నాల పథకాలతో ప్రజలకు చేరువయ్యారన్నారు. వచ్చే ఎన్నికల్లో వైకాపా అధికారంలోకి రావడం ఖాయమన్నారు. మున్సిపల్ ఛైర్‌పర్సన్, వైస్‌ఛైర్మెన్‌లు, కౌన్సిలర్లతో పాటు నియోజకవర్గంలోని జడ్పిటిసిలు, ఎంపిపిలు, సర్పంచ్‌లతోకలసి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు.

## పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందించిన ఘనత సీఎం జగన్‌మోహన్‌రెడ్డి దే

పీలేరు, జనవరి 18 ప్రభాతవార్తః



పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందించిన ఘనత సీఎం జగన్ మోహన్‌రెడ్డికే దక్కుతుందని ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి అన్నారు. నిరంతరం ప్రజా సంక్షేమం కోసం పాటుపడుతూ రాష్ట్రాన్ని అభివద్ధి పథంలో నడిపిస్తున్న సీఎం జగన్‌మోహన్‌రెడ్డిని ప్రజలు మరోసారి ఆశీర్వదించాలని ఎమ్మెల్యే కోరారు. పట్టణంలోని యల్లమంద క్రాస్, కావలిపల్లె, మారుతినగర్, సైనిక్‌నగర్‌లో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా విస్తతంగా పర్యటించారు. ప్రభుత్వం అందించిన పథకాలను చదివి వినిపించారు. వారి వద్ద నుంచి సమస్యలు ఏవైనా ఉంటే అడిగి తెలుసుకున్నారు. సమస్యలను అప్పటికప్పుడే పరిష్కరించేందుకు సంబంధిత అధికారులకు ఆదేశించారు. మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను వందకు వందశాతం పూర్తిచేసిన ఘనత సీఎం జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. ప్రతిపక్షాల మాటలు నమ్మి మోసపోవద్దని తెలిపారు. రాష్ట్రంలో సంక్షేమ పథకాలు మళ్లీ కొనసాగాలంటే జగనన్నను మరోసారి ఆశీర్వదించాలని, అలాగే ఎంపీగా మిథున్‌రెడ్డిని, ఎమ్మెల్యేగా నన్ను మరోసారి ఆశీర్వదించి గెలిపించాలని కోరారు. ఈకార్యక్రమంలో మండల కన్వీనర్ జగన్‌మోహన్‌రెడ్డి, సర్పంచి జీనత్ షఫీ, ఎంపీ పీఆర్‌ఓ ఉదయ్‌కుమార్, మహితా ఆనంద్, మండల స్థాయి నాయకులు, వైకాపా నాయకులు, కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

పులివెందుల టౌన్, జనవరి 18, ప్రభాతవార్త ః



పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే రోగాలు దరిచేరవని ఎన్ఎస్ఎస్ అధికారిని నజ్మా అన్నారు. పులివెందులలోని ఆహారవిజ్ఞానశాస్త్ర, సాంకేతిక కళాశాలకు సంబంధించి నాల్గో సంవత్సరం ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ఏడురోజుల పాటు లింగాల మండలంలోని ఇప్పట్లలో ప్రత్యేక శిబిరాన్ని నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా గురువారం వాలంటీర్లు గ్రామంలో శ్రమదానం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు గ్రామంలోని రోడ్లను శుభ్రంచేశారు. ప్రాథమికోన్నత పాఠశాల ఆవరణలోని చెత్తాచెదారాన్ని ఎత్తి కుండీలలో వేశారు. ఆహారకల్తీని కనుగొనే ప్రదర్శన నిర్వహించారు. పాలు, పసుపు, కారం, ఉప్పు, మిరాయాలు, తేనె, టీపొడి తదితర ఆహార పదార్థాల కల్తీని కనుగొనే చిట్కాలు గ్రామస్థులకు ప్రదర్శన చేసి చూపించారు. ఈ కార్యక్రమంలో ఇప్పట్ల గ్రామస్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

## ఇచ్చిన మాట మేరకు డ్వాక్రా సంఘాల రుణమాఫీ

పులివెందుల రూరల్, జనవరి 18, ప్రభాతవార్త ః



వైకాపా అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాదయాత్రలో ఇచ్చిన హామీమేరకు డ్వాక్రా సంఘాల రుణ మొత్తాల మాఫీకి ప్రభుత్వం కృతనిశ్చయంతో పనిచేయడం జరుగుతోందని మున్సిపల్ ఛైర్మన్ వరప్రసాద్ అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని 16వ వార్డులో గురువారం డ్వాక్రా మహిళలకు చివరివిడత రుణమాఫీ గురించి మున్సిపల్ ఛైర్మన్ వరప్రసాద్, జేసీఎస్ ఇన్‌ఛార్జి చంద్రమౌలి, పొదుపు సంఘాల ఆర్పీలతో లబ్ధిదారులకు వివరించే ప్రయత్నం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా సాధికారతకు అడుగులు వేసే చర్యల్లో భాగంగా అక్క, చెల్లెమ్మలను ఆదుకునేందుకు జగనన్న ప్రభుత్వం చేపట్టిన బృహత్తర కార్యక్రమం డ్వాక్రా రుణమాఫీ అని, ఎన్ని అవాంతరాలు ఎదరైనా విడతల వారిగా మహిళలకు ఇచ్చిన హామీమేరకు నాలుగో విడత రుణమాఫీకి సంబంధించి మహిళలకు పొదుపు సంఘాల ఖాతాలో జమ చేసేందుకు చర్యలు చేపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కన్వీనరు మధు, మోట రాజ, శ్రీరంజన్, ఆర్.పి.అరుణమ్మ, స్వాతి, డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

## ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు

వేంపల్లె, జనవరి 18, ప్రభాతవార్త ః



టీడీపీ వ్యవస్థాపకులు, తెలుగు చలనచిత్ర పరిశ్రమ ధ్రువతార, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు వర్ధంతి వేడుకలను గురువారం వేంపల్లెలో ఘనంగా నిర్వహించారు. మహమ్మద్ సబ్బీర్ ఆధ్వర్యంలో టీడీపీ శ్రేణులు పెద్దఎత్తున పాల్గొని ఎన్టీఆర్ చిత్రపటం వద్ద నివాళులర్పించారు. అనంతరం మహమ్మద్ షబ్బీర్ మాట్లాడుతూ దివంగత ఎన్టీఆర్ నటప్రస్థానం నుండి మొదలుకుని తెలుగుదేశం పార్టీని స్థాపించడం జరిగిందన్నారు. చిత్ర పరిశ్రమలో విశ్వవిఖ్యాత నటసార్వభౌముడిగా ఒక వెలుగు వెలిగారని, అలాగే టీడీపీ స్థాపించిన 9నెలలకు అధికారంలోకి వచ్చారని కొనియాడారు. అలాగే కమలాపురం టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు నిర్వహించే బహిరంగ సమావేశానికి టీడీపీ శ్రేణులు, ప్రజలు హాజరై విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు విభాగం అధ్యక్షుడు బాలస్వామిరెడ్డి, పట్టణాధ్యక్షుడు ఆర్.వి.రమేష్, సీనియర్ నేతలు పాపిరెడ్డి, క్రిష్ణారెడ్డి, పి.వి.రమణ, ఎన్ఎస్ దర్బార్, తిప్పారెడ్డి, నాగభూషణం, అల్లాబకాష్, షరీఫ్, శేఖర్‌రెడ్డి, రామసుబ్బారెడ్డి, గంగాధర్‌రెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి, వలి, లాడెన్, వెంకటేష్, సుధాకర్‌రెడ్డి, అమానుల్లా, బాబు, సంటెన్న, సుబ్బరాయుడు, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## తులసిరెడ్డి సమక్షంలో పలువురు కాంగ్రెస్‌లో చేరిక

వేంపల్లె, జనవరి 18, ప్రభాతవార్త ః



వేంపల్లెలో గురువారం ఏపీసీసీ మీడియాఛైర్మన్ తులసిరెడ్డి సమక్షంలో పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ త్యాగధనుల, దేశభక్తుల పార్టీ అన్నారు. ఇటువంటి పార్టీలో వైఎస్ షర్మిల చేయడం, పీసీసీ అధ్యక్ష బాధ్యతలు చేపట్టడం హర్షణీయమన్నారు. కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నజీర్ అహమ్మద్ మాట్లాడుతూ కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాలలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినట్లే రాబోయే ఎన్నికల్లో ఏపీలో కూడా తప్పకుండా అధికారంలోకి వస్తుందన్నారు. అభివృద్ధి జరగాలంటేకాంగ్రెస్‌తోనే సాధ్యం అన్నారు. వేమా నాగరాజు, వేమా రామక్రిష్ణ, మణికంఠ, సాయిరాం, చిన్న, రబ్బాని, సంతోష్, మస్తాన్ కాంగ్రెస్‌లో చేరారు.

## గ్రామాలే దేశానికి పట్టుకొమ్మలు ః ఎంపీడీఓ

చిన్నమండెం, జనవరి 18(ప్రభాతవార్త) :



గ్రామాలే దేశానికి పట్టుకొమ్మలని మహాత్మా గాంధీ కలలుగన్న స్వరాజ్యం గ్రామ స్వరాజ్యం అని ఎంపీడీఓ దివ్య పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రమైన చిన్నమండెం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ సూధామాధురి ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ సుపరిపాలన, గ్రామ ప్రణాళిక అభివృద్ధి, గ్రామ సచివాలయం నిధులు, ప్రణాళిక విధానాలపై గ్రామ సర్పంచులు, ఎంపిటీసీలు, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయం సిబ్బందికి శిక్షణా తరగతులు నిర్వహించారు. ఎంపీడీఓ కార్యఆలయ ఏఓ వెంకటసుబ్బయ్య, ఈఓపీఆర్‌డీ పవన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి ప్రణిళికపై శిక్షణ

వీరబల్లి,జనవరి18,ప్రభాత వార్త :



మండలంలోని 2024 -25 సంవత్సరమునకు సంబంధించిన గ్రామ పంచాయితీ అభివృద్ధి ప్రణాళిక గురించి వీరబల్లి మండలంలోని సర్పంచులకు, ఎంపీటీసీలకు, కార్యదర్శులకు, సచివాలయ సిబ్బందికి గురువారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో శిక్షణా తరగతులను ఈపీఓఆర్‌డి రామచంద్రారెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంమం అనంతరం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ మెదటిరోజు శిక్షణా తరగతులలో గ్రామ పంచాయితీకి సంబంధించి నిధులను 15వ ఫైనాన్స్ కమీషన్ నిధులను ఏవిధంగా ఖర్చు చేయాలి అనే అంశం పై జరిగిందన్నారు. సాదారణ నిధుల నుండి 30 శాతం జీతబత్యాలకు, 15శాతం వీధి దీపాల మరమ్మత్తులకు, 15శాతం మంచినీటి సరఫరాకు, 10శాతం రోడ్డు మరమ్మత్తులకు, ఇతర సంక్షేమ శాఖలకు 10శాతం ఖర్చు పెట్టే విధంగా అంచనాలు తయారు కార్యదర్శులకు సూచించడం జరిగిందని తెలిపారు.కార్యక్రమంలో రీసోర్స్ పర్సన్ రామ్మోహన్, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## ప్రజలకు ప్రయోజనం చేకూర్చడమే లక్ష్యం

ప్రజల కోసం ఎన్ని నిందలైన భరిస్తా : ఎమ్మెల్యే రాచమల్లు



ప్రొద్దుటూరు, జనవరి 18, ప్రభాతవార్త:

ప్రొద్దుటూరు నియోజికవర్గ ప్రజలకు ప్రయోజనం చేకూర్చే క్రమంలో ప్రతిపక్ష నాయకులు చేసే ఎన్ని నిందలైన భరిస్తానని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం సాయంత్రం స్థానిక బొల్లవరం నుండి జిల్లా కోర్టు వరకు త్రాగునీటి పైప్‌లైన్ కొరకు తొలగించి పూర్తిచేసిన రోడ్డును ఆయన పరిశీలించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంజనీరింగ్ అధికారుల సూచన మేరకే తొలగించిన రోడ్డుకు సమయం తీసుకొని రోడ్డును పూర్తిచేశామని తెలిపారు. రోడ్డు పూర్తిచేసే లోగానే ప్రతిపక్ష నాయకులు తనపై నిందలు మోపారని ప్రజల కోసమే భరించి చివరకు రోడ్డు పూర్తి చేసుకోగలిగామని తెలిపారు. అలాగే ఏడున్నర లక్షలతో వైఎంఆర్ కాలనీ మొదల నుండి కొంత దూరం సిమెంట్ రోడ్డు నిర్మాణానికి శ్రీకారం చుట్టబోతున్నామన్నారు. ప్రతిపక్ష నాయకులు తమపై ఎన్ని ఆరోపణలు నిందలు మోపిన ప్రజలకోసం భరుస్తూనే ఉంటానని చివరకు ప్రజలకు ప్రయోజనం చేకూర్చడమే తన లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ భీమునిపల్లె లక్ష్మిదేవి నాగరాజు, వైసిపి రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి, కౌన్సిలర్ వరికూటి ఓబుల్‌రెడ్డి, వైసిపి పట్టణ అధ్యక్షులు కామిశెట్టి బాబు, జిల్లా అధికార ప్రతినిధి పగిడాల దస్తగిరి, ఎద్దుల రాయపురెడ్డి తదితరులు పాల్గొన్నారు.


## మొదలైన బైండోవర్ కేసులు

దువ్వూరు, జనవరి 18, ప్రభాతవార్త:

సాధారణ ఎన్నికలు సమీపిస్తున్నందున పోలీసులు గుడిపాడు వ్యక్తులను బైండోవర్ చేయడం మొదలు పెట్టారు. ముందస్తు చర్యల్లో భాగంగా ఎటువంటి ఘర్షణలు జరగకుండా చర్యలు చేపట్టారు. అందులో భాగంగా గత 4 రోజులుగా వివిధ గ్రామాలకు చెందిన నాయకులు రాజకీయ పార్టీల్లో చురుగ్గా ఎవరు పాల్గొం టారో వారిని పిలిపించి బైండోవర్ చేస్తున్నారు. అనంతరం తహసీల్దారు వ్యక్తిగత పూచీతో విడుదల చేస్తున్నారు. ఎన్నికల సమయంలో ఎటువంటి ఘర్షణలు పడ కుండా చూస్తున్నారు. ఇప్పటికే 8 మందిని బైండోవర్ కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. ఏది ఏమైనా ఎడమడక గ్రామం వద్ద తనిఖీ కేంద్రం, మద్యం అక్రమ విక్రయాలపై పోలీసులు నిఘా పెంచారు.

## గంగమ్మతల్లి హుండీ ఆదాయం రూ.1.86లక్షలు

లక్కిరెడ్డిపల్లె, జనవరి 18, ప్రభాతవార్త:



అనంతపురం గ్రామంలో వెలసిన గంగమ్మ తల్లి హుండీ గురువారం దేవాదాయశాఖ అధికారి జనార్ధన్ అధ్యక్షతన హుండీ లెక్కింపు నిర్వహించారు. హుండీ ఆదాయం రూ.1.86లక్షలు వచ్చినట్లు ఆలయ కార్యనిర్వాహక అధికారి రవీంద్రరాజు తెలిపారు. అక్టోబరు 19 నుంచి జనవరి 18 వరకు హుండీ ఆదాయం వచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఛైర్మన్ సామాల నరసింహారెడ్డి, అనంతపురం చౌటపల్లె సర్పంచులు నారాయణరెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు సుబ్బరాయుడు, ఉప్పొల్ల సుబ్బయ్య, అర్చకులు రెడ్డిశేఖర్ పాల్గొన్నారు.

## దేశంలో సంక్షేమ పాలనకు అధ్యుడు ఎన్టీఆర్

మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి



రాయచోటి, జనవరి 18, ప్రభాత వార్త :

దేశంలో సంక్షేమ పాలనకు ఆధ్యుడు ఎన్టీఆర్ అని రాయచోటి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి అన్నారు. ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా దిగువ అబ్బవరం కమ్మపల్లెలో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్టీఆర్ కారణజన్ముడు, యుగపురుషుడని సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ల నినాదంతో పేదవాడికి పెట్టెడన్నం సంకల్పంతో కిలో బియ్యం రెండు రూపాయలు పథకం తీసుకొచ్చారని, ఈ సందర్భంగా రాంప్రసాద్‌రెడ్డి కొనియాడారు. ఆయన వెంట టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### తెలుగు ప్రజల ఆరాధ్య దైవం ఎన్టీఆర్ : సుగవాసి ప్రసాద్‌బాబు

తెలుగు ప్రజల ఆరాధ్య దైవం నందమూరి తారక రామారావు అని, టీడీపీ పాలక మండలి మాజీ సభ్యుడు సుగవాసి ప్రసాద్ బాబు అన్నారు. గురువారం ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా కమ్మపల్లె సమీపంలోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. పేద ప్రజలకు పక్కా ఇళ్లు, దళిత గిరిజన బలహీన వర్గాల అభ్యున్నతికి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ఎన్టీఆర్ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సొంత నిధులతో మసీదుల అభివృద్ధి

ప్రొద్దుటూరు, జనవరి 18, ప్రభాతవార్త:



ప్రొద్దుటూరు మండలం ఉప్పరపల్లె గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న బొజ్జవారిపల్లె గ్రామంలో గల మూడు మసీదులకు మరియు ఒక కభరస్థాన్(స్మశానవాటిక)లను అభివృద్ధి పరిచేందుకు ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి తన సొంత నిధులు 5లక్షల రూపాయలు గురువారం అందజేశారు. ఉప్పరపల్లె గ్రామ సర్పంచ్ రమణారెడ్డి అధ్యక్షతన ఈద్గా వద్ద జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ ప్రొద్దుటూరు నియోజికవర్గంలోని అన్నీ ప్రాంతాలను సమానంగా అభివృద్ధి పరిచేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. గతంలో బొజ్జవారిపల్లెకు చెందిన కొంతమంది ముస్లిం సోదరులు తనను కలిసి విశయం తెలుపగా గ్రామంలోని మూడు మసీదుల వద్ద మరియు ముస్లిం స్మశానవాటిక వద్ద పలు అభివృద్ధి కార్యక్రమాలు పూర్తి చేసుకొనే నిమిత్తం ఐదు లక్షల రూపాయలు ఇస్తానని హామీ ఇచ్చిన మేరకు ఈరోజు అందిస్తున్నానని వివరించారు. మసీదు పెద్దల చేతికి ఐదు లక్షల రూపాయలు ఎమ్మెల్యే అందజేశారు.











